ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

బుధవారం 07, ఆగష్టు 2024 | 16 పేజీలు




## గడువులోగా జాతీయ రహదారుల నిర్మాణాలు పూర్తి చేయాలి

ఉన్నతస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల

16వ పేజీలో...



2 లో..

## మేజర్ గ్రామ పంచాయతీగా..
# భద్రాచలం?

- పుణ్యక్షేత్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు ఛాన్స్
- మండల పరిషత్ ఎన్నికలకు కూడా అవకాశం
- త్వరలో జరిగే "స్థానిక" ఎన్నికల నోటిఫికేషన్‌లో భద్రాచలం పేరు
- ఎన్నికలకు సమాయత్తం అవుతున్న ఆశావహులు

భద్రాచలం, ప్రభాతవార్త : మేజర్ గ్రామపంచాయతీగా మళ్ళీ భద్రాచలం రూపాంతరం చెందనుందా ..? ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు భద్రాచలం నోచుకోనుందా ..?! త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌లో భద్రాచలం పేరు కూడా ఉండనుందా ...?! ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందా ..?! ఉభయ ఖమ్మం జిల్లా మంత్రులు ఇందుకోసం చక్రం తిప్పుతున్నారా ..?! భద్రాచలం పుణ్యక్షేత్ర ప్రగతి స్థానిక సంస్థల ఎన్నికలతోనే సాధ్యమవ్వనుందా ..?! అనే ఈ ప్రశ్నలన్నింటికి అవుననే సానుకూల స్పందన కపడుతోంది. భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీగా మళ్ళీ మారనుందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇందుకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం ...



16 లో..

## దేశంలో మోడీది బ్లాక్‌మెయిల్ రాజకీయం

సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ


శ్రీమతి శ్రీ తమ్మారపు భార్గవ్ - శ్రీ లక్ష్మి దంపతులకు
ద్వితీయ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు





ఆదర్శ దాంపత్య జీవనానికి, ఆలుమగలు ప్రేమానురాగాలకు
నిలువెత్తు నిదర్శనం..మీ దాంపత్యం అనునిత్యం
సుఖసంతోషాలతో సాగిపోవాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటూ......
తమ్మారపు భద్రయ్య-భద్రమ్మ కుటుంబ వారసులు
వార్త దినపత్రిక కుటుంబ పెద్దలు
మన ఖమ్మం జిల్లా
వార్త కుటుంబ సభ్యుల శ్రేయోభిలాషులు
నా కుమారుడు-కోడలు నిండు నూరేళ్ళ చల్లగా
ఉండాలని ఆశీర్వదిస్తారని కోరుకుంటూ..

తమ్మారపు వెంకటేశ్వర్లు - దుర్గ
వార్త రిపోర్టర్ బోనకల్, గోవిందాపురం (ఎల్) గ్రా॥, బోనకల్ మం॥, ఖమ్మం జిల్లా




## విద్యా ప్రమాణాల పెంపునకు
# కృషి చేయాలి

- విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ఉపాధ్యాయుల హాజరును ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలి
- సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

2వ పేజీలో




అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ
సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న
వార్త 28వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి హార్ధిక
శుభాకాంక్షలు

కొరస సాగర్
పార్కల గండి మాజీ సర్పంచ్
మండల కాంగ్రెస్ నాయకులు
దమ్మపేట మండలం
అశ్వారావుపేట నియోజకవర్గం


## పుణ్యదంపతులకు అశ్రునివాళి



మమతానురాగాలకు ప్రతిరూపమై
అనుబంధపు మకరందాన్ని మాకు
అందించి మా అందరి హృదయాల్లో
చిరస్థాయిగా నిలిచిన
శ్రీ జక్కంపూడి క్రిష్ణమూర్తి -
శ్రీమతి ప్రేమలత గార్ల
ఆకస్మిక మరణానికి చింతిస్తూ..
దివికేగిన వారి పవిత్ర
ఆత్మకు శాంతి కలగాలని
భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ జక్కంపూడి క్రిష్ణమూర్తి - ప్రేమలత గార్లు

మరణం: 26-07-2024 | మరణం: 31-07-2024

కుమారులు - కోడళ్ళు

జక్కంపూడి కిషోర్ - హేమలత, జక్కంపూడి రాము - కల్పన, మరియు మనుమరాళ్ళు

పెద్దకర్మ: ది: 08-08-2024 గురువారం మా స్వగృహం ఖమ్మం జిల్లా, తల్లాడ (మం॥), బిల్లుపాడు (వెంకటగిరి) గ్రామం నందు జరుగును. కావున తెలియపరచడమైనది.

సంస్మరణ సభ: ఉదయం 10.30 గంటలకు, ఇష్టబంతి: మధ్యాహ్నం 12.00 గంటల నుంచి R.B.గార్డెన్స్, వెంకటగిరి 'X' రోడ్స్ నందు జరుగును.

గమనిక: సమయాభావం వలన ఈ ప్రకటననే కార్డుగా భావించగలరని మనవి. సెల్: 7382616665

# మేజర్ గ్రామపంచాయతీగా భద్రాచలం ..!?

**(మొదటి పేజీ తరువాయి..)**

**–పుణ్యక్షేత్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు ఛాన్స్**

భద్రాచలం గ్రామపంచాయతీ, మేజర్ గ్రామపంచాయతీ, టౌన్‌షిప్ ఇలా రకరకాల పేర్లతో గతంలో కొనసాగింది. 2013 - 2018 మధ్యకాలంలో మేజర్ గ్రామపంచాయతీ పాలకమండలి కొలువుదీరింది. అక్కడ వరకు బాగానే ఉన్నా 2018 -2024 ఎటువంటి ఎన్నికలకు నోచుకోగా అధికా రుల పాలనలో కొనసాగింది. మున్సిపాలిటీగా మార్పు చేస్తారని ప్రచారం జరిగింది. అది సాధ్యం కాకపోవడంతో భద్రాచలాన్ని సీతారాంనగర్, భద్రాచలం, శాంతినగర్‌గా విభజిస్తూ గత ప్రభుత్వం ప్రత్యేక జీవో తీసుకుని వచ్చింది. ఇది కూడా పెండింగ్‌లో పడింది. దీంతో భద్రాచలం ఎటువంటి అభివృద్ధికి నోచుకోక స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిపి తీరుతామని ప్రకటించిన నేపథ్యంలో మళ్ళీ భద్రాచలం భవితవ్యం ఏమిటి అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దాదాపు లక్షకు పైగానే ఇక్కడ జనాభా నివసిస్తున్నారు. ఈ పట్టణం 2047 ఎకరాల విస్తీర్ణాన్ని కలిగి ఉంది. భద్రాచలం జిల్లా కేంద్రం అవుతుందని ఆనాడు జిల్లాల పునర్విభజన సమయంలో ప్రచారం జరిగినప్పటికి అది ఆచరణకు నోచుకోలేదు. ఆఖరి క్షణంలో కొత్తగూడెం జిల్లా కేంద్రంగా రూపాంతరం చెందింది. భద్రాచలం ప్రజలను చల్లార్చడానికి ఈ జిల్లా పేరును భద్రాద్రికొత్తగూడెం జిల్లాగా ఉంచారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాచలాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేస్తామని ఇటీవల ముందుకు వచ్చింది. భద్రాచలం వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఈ విషయాన్ని తానే స్వయంగా వెల్లడించారు. పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలంటే దీనిని గ్రామపంచాయతీనా ..? లేక మున్సిపాలిటీనా ..? తక్షణమే తేల్చాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా మూడు గ్రామపంచాయతీల వ్యవహారాన్ని కూడా తేల్చాల్సి ఉంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలు భద్రాచలాన్ని అభివృద్ధి చేయాలంటే ఏదో ఒక విషయాన్ని తేల్చేయాలి అన్న పట్టుదలతో ఉన్నట్లు సమాచారం. అందులో భాగంగా స్థానిక గ్రామపంచాయతీ అధికారులు, స్థానిక పెద్దలు ,ప్రజాప్రతినిధులతో సంప్రదింపులు కూడా జరుపుతున్నట్లు వినికిడి.

భద్రాచలం పట్టణంలో దాదాపు లక్ష మందికి పైగా జనాభా ఉన్న నేపథ్యంలో దీన్నే మండలంగా గుర్తిస్తూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు సైతం నిర్వహించే ఆలోచనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఉభయ ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు భద్రాచలం విషయం ఇప్పటికే చర్చించడం జరిగిందని, ఈ పుణ్యక్షేత్ర ప్రగతి స్థానిక ఎన్నికలతోనే ముడి ఉందని ఆ క్రమంలో త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌లో భద్రాచలం పట్టణం మేజర్ గ్రామపంచాయతీగా గుర్తిస్తూ ఎన్నికలు జరుగుతాయని తెలుస్తోంది. భద్రాచలంతో పాటు సారపాక సైతం మేజర్ గ్రామపంచాయతీగా రూపుదిద్దుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక్కడ కూడా దాదాపు 20వేల మందికి పైగా జనాభా నివసిస్తున్నారు. 4,244 ఎకరాల విస్తీర్ణం ఈ పారిశ్రామిక ప్రాంతం కలిగి ఉంది. ఐటీసీ కూడా ఉన్న నేపథ్యంలో సారపాక మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలకు కూడా ప్రభుత్వం సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది.

**–ఎన్నికలకు సమాయత్తం అవుతున్న ఆశావహులు**

భద్రాచలం పట్టణంలో చాలా యేండ్ల తరువాత గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పలువురు అశావహులు ఇప్పటి నుంచే సమాలోచనలు చేస్తున్నారు. త్వరలో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండడంతో ఎవరికి వారు ఆయా పార్టీల నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. వార్డుల వారీగా తమకు కలిసి వచ్చే అంశాలను పరిశీలిస్తున్నారు. అయితే రిజర్వేషన్‌లు ఎలా ఉంటాయో అన్న ఆందోళన మరోవైపు ఆశావహులను వేధిస్తోంది. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఇక్కడ సర్పంచ్ ఎస్టీలకే రిజర్వ్ ఛాన్స్ ఉండడంతో ఆ దిశగా కొందరు ఎస్టీ కులానికి చెందిన పెద్దలు ఎన్నికల్లో పోటీ చేసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఏ పార్టీ నుంచి పోటీ చేస్తే గెలుపు అవకాశాలు ఉంటాయన్నది సమాలోచనలు చేస్తున్నారు. పలువురు వార్డుమెంబర్‌లుగా ఎన్నికల్లో నిలిచేందుకు కూడా ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు. గత రిజర్వేషన్‌లను పరిశీలించుకుంటూ ఇవే రిజర్వేషన్‌లు మళ్ళీ ఉంటాయా లేదా మరుతాయా అన్నది సమాలోచనలు చేస్తున్నారు. ఒకవేళ మారితే అందుకు అనుగుణంగా పోటీ చేయాలని అడుగులు వేస్తున్నారు. చాలా యేండ్లుగా ఈ పట్టణంలో ఎటువంటి ఎన్నికలు లేకపోవడంతో ప్రజాప్రతినిధులుగా ఎట్టి పరిస్థితుల్లో అవ్వాలని కొందరు గంపెడాశతో ఉన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు సైతం జరిగే అవకాశం ఉండడంతో ఈ స్థానాల్లో సైతం పోటీ చేసేందుకు ఇప్పటి నుంచే పలువురు తమ వ్యూహాలను పన్నుతున్నారు. రిజర్వేషన్‌లను బట్టి అశావహుల భవితవ్యం ఆధారపడి ఉంది.

# విద్యా ప్రమాణాల పెంపునకు ప్రణాళిక బద్దంగా కృషి చేయాలి

**ఖమ్మం, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్లో విద్యాశాఖ అధికారులతో విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకై చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరుపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులను 80శాతంపైన హాజరువాళ్లను 50 నుండి 80శాతం మధ్య హాజరు, 50శాతం లోపల హాజరు విద్యార్థులను మూడు విభాగాలుగా గుర్తించి 50 నుండి 80శాతం మధ్య హాజరు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకొని, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఉపాధ్యాయుల హాజరును ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పాఠశాలల్లోని విద్యార్థులకు బ్రేస్‌లైన్ పరీక్ష నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు బోధనపై దృష్టి పెట్టాలని, టిఎల్‌ఎంల రూపకల్పన చేయాలన్నారు. ప్రతి సబ్జెక్ట్‌పై అంశంపై బెస్ట్ టిఎల్‌ఎంలను రూపొందించి పాఠశాలలకు అందజేయాలన్నారు. ఇంటి వద్ద తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలన్నారు. పేరెంట్, టీచర్ మీటింగ్‌లు బాధ్యతగా నిర్వహించాలన్నారు. పిటిఎంలలో తల్లిదండ్రుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులతో వారి పిల్లల చదువపై చర్చించాలన్నారు. డెమో తరగతులు నిర్వహించి, తల్లిదండ్రులకు చూపాలన్నారు. తరగుతులు, పాఠశాల వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో కలిసి క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ప్రణాళిక చేయాలన్నారు. పాఠశాలల్లో స్థలం ఉన్న వాటిని గుర్తించి న్యూట్రీ గార్డెన్ల పెంపకానికి చర్యలు తీసుకోవాలన్నారు. గార్డెన్ నిర్వహణ పిల్లలు, ఉపాధ్యాయులు చేపట్టాలన్నారు. వచ్చే వారంలోగా ప్రతి మండలంలో కనీసం 15 పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠ్యాంశాలు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా మెరుగైన బోధనా పద్ధతులను ఉపాధ్యాయులు అనుసరించే విధంగా చూడాలన్నారు. పిల్లల్లో విద్యాప్రమాణాలు పెంచాలని, పిల్లలు చక్కగా ఎదిగి ప్రయోజకులైతే ఆయా పాఠశాలలకు, ఉపాధ్యాయులకు గర్వంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవికుమార్, ప్లానింగ్ కోఆర్గినేటర్ సిహెచ్ రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ప్రొ.జయశంకర్ స్పూర్తితో ముందుకు సాగాలి

**మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**

**కార్పొరేషన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రజలు కలకాలం గుర్తుంచుకునే మహోన్నత వ్యక్తి అని అన్నారు. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాదనే ఆశగా, శ్వాసగా జీవించారన్నారు. జీవితం మొత్తం ప్రజాశ్రేయస్సు, తెలంగాణ ఉద్యమానికి దారపోసిన ఆయన ఆశయం స్పూర్తిదాయకమన్నారు.

# పోలీస్ కమిషనరేట్లో జయశంకర్ జయంతి

**క్రైం ఖమ్మం ఆగష్టు 06, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ నుంచి మలి దశ వరకు ఉద్యమ సాధనకు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఎనలేని కృషి చేశారని అడిషనల్ డీసీపీలు నరేష్‌కుమార్, ప్రసాదరావు అన్నారు. మంగళవారం పోలీస్ కమీషనరేట్ లో తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిసిఆర్‌బి ఎసిపి సాంబరాజు సూపరిండెంట్ జానకిరామ్ ఏవో అత్తరున్నీసాబేగం మినిస్ట్రీలు స్టాప్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలపై క్విజ్ పోటీలు

**ఖమ్మం,ఆగస్టు 6, ప్రభాతవార్త:**



తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, మాతాశిశు సంరక్షణ కేంద్రంలో వివిధ నర్సింగ్ కాలేజీలా విద్యార్థినులకు తల్లిపాల ప్రాముఖ్యతపై క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు మెమోంటోలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిటెండెంట్ డా.ఎల్. కిరణ్‌కుమార్, డిప్యూటీ సూపరిటెండెంట్ డా.బి. కిరణ్‌కుమార్, ఎంసిహెచ్ సూపరిటెండెంట్ డా.బాబు రత్నాకర్, గైనిక్ హెచ్‌వోడి డా.యామిని, పిల్లల వైద్యులు డా.పవన్, డా.రాంబాబు, మిల్క్‌బ్యాంక్ సిబ్బంది, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్, ఏంజెల్ నర్సింగ్ కాలేజ్, కిన్నెర నర్సింగ్ కాలేజ్, స్వర్ణాంజలి నర్సింగ్ కాలేజ్, ఫ్యాకల్టీ విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి

**ఖమ్మం లీగల్, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



మంగళవారం బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ సృష్టికర్త తెలంగాణ జాతిపిత తెలంగాణ మార్గదర్శి ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని తెలంగాణ ప్రజల గుండెచప్పుడు తెలంగాణ ప్రజా కవి తెలంగాణ ఆటపాట ప్రజా యుద్ధనౌక కామ్రేడ్ గద్దర్ మొదటి వర్ధంతిని బార్ ఆసోసియేషన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి చింతనిప్పు వెంకట్, కార్యవర్గం కిలార్‌బాబ్జి, మలీదు నాగేశ్వరరావు, టి.పాపయ్య, పులి నర్సింహరావు, షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, ఆకుల శేఖర్‌బాబు, తెల్లాకుల రమేష్‌బాబు, చింతల వెంకట్, నారాయణస్వామి, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# గద్దర్‌కు ఘన నివాళి

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



నగరంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన కళాకారుల ఆధ్వర్యంలో గద్దర్ అన్నకు అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం నుండి పాత బస్టాండ్ వరకు కళాకారులు ఆటపాటలతో ప్రదర్శనగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ కళాకారులు అధ్యక్షులు గుడిపల్లి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి ఆరెంపుల సతీష్, మహిళా అధ్యక్షురాలు పత్తిపాటి లక్ష్మికాంతం, కోశాధికారి పెద్దపాక విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శి కాలంగి లలిత, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి మనోజ్ ప్యాడ్ లక్ష్మణ్, మోదుగు గోవిందు, డప్పు శ్రీకాంత్, నరేష్, నాగులు మీరా పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను సెలవు దినంగా ప్రకటించాలి

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

ప్రపంచ ఆదివాసి దినోత్స వంను ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని ఖమ్మం జిల్లా అఖిల భారత గిరిజన ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గరిక శ్రీనివాస్, భూక్య శోభన్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో వారు ఇరువురు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవము ఆగస్టు 9వ తారీఖు రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించి ప్రభుత్వమే అధికారకంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లను నేటి సమాజానికి తెలియజేయాలని కోరారు.

# జడ్పీ చైర్మన్‌ను సన్మానించిన ఎమ్మెల్సీ తాతా మధు

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**




జిల్లా పరిషత్ పాలక మండలి పదవీకాలం ముగిసిపోవడంతో మంగళ వారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని జెడ్పి సీఈవో వినోద్, డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజుతో పాటు జిల్లా పరిషత్తు సభ్యులు వివిధ మండలాలకు సంబంధించిన మండల పరిషత్ చైర్మన్లు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో తాము ప్రజలకు చేసిన సేవ, చైర్మన్ నుంచి అందిన సహకారం జిల్లా పరిషత్ అధికారుల నుంచి అందిన సహకారం తదితర అంశాలపై తమ మనోగతాన్ని వెల్లడించారు. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఐదేళ్లలో తాను పనిచేసిన విధానంతో పాటు తనకు అన్ని విధాలుగా సహకరించిన జిల్లా ఉన్నతాధికారులకు జెడ్పిటిసి సభ్యులకు ఎంపిపిలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం లింగాల కమల్‌రాజు, ఎమ్మెల్సీ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్‌రావుతో కలిసి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ జెడ్పిటిసి సభ్యులను, ఎంపిపిలను ఘనంగా సత్క రించగా, ఆ తర్వాత ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌రావు, లింగాల కమల్‌రాజు దంప తులను మిగిలిన జెడ్పిటిసి ఎంపిపి సభ్యులందరితో కలిసి ఘనంగా సత్కరించారు.

**– మొదలైన ప్రత్యేక అధికారుల పాలన –**

ఖమ్మం జిల్లా పరిషత్, మండల ప్రజా పరిషత్, మండల ప్రాదేశిక నియోజకవర్గం పరిధిలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. జిల్లా పరిషత్‌కు జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారిగా వ్యవహరించనుండగా మండల ప్రజా పరిషత్‌లకు జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక అధికారులుగా కలెక్టర్ ఇప్పటికే నియమించినట్లు సమాచారం. ఇది వరకే గ్రామ పంచాయితీలోనూ ప్రత్యేక అధికారుల పరిపాలన సాగుతున్న విషయం తెలిసిందే. జెడ్పి ఎన్నికలు 2019 మే నెలలో జరగగా అదే సంవత్సరం ఆగస్టు 6వ తేదిన నూతన జెడ్పి పాలక మండలి ప్రమాణ స్వీకారం చేసింది. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు పదవి బాధ్యతలు చేపట్టారు. కాగా సభ్యులంతా అదే రోజు ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసినదే.

## రాఘవరెడ్డిని పరామర్శించిన డా. మట్టా



**సత్తుపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:**

రేజర్ల గ్రామానికి చెందిన సొసైటీ వైస్ చైర్మన్ కొప్పుల రాఘవరెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ మంగళవారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆయనతో మాట్లాడిన అనంతరం అదే గ్రామానికి చెందిన సాలి జగన్నాథరావు అనారోగ్యానికి గురికాగా ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అలాగే ఇటీవల మృతి చెందిన గజ్జల సత్యవతి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్ల అర్పించారు ఈ సందర్భంగా ఆ కుటుంబానికి డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. డా. మట్టా దయానంద్ వెంట రేజర్ల మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్‌రావు, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, భీమిరెడ్డి సుబ్బారెడ్డిలు ఉన్నారు.

## నూతన బాధ్యతలు తీసుకున్న వ్యవసాయ అధికారి అనీల్‌కుమార్




**అశ్వాపల్లి ఆగస్టు 06 ప్రభాతవార్త:**

మండలకేంద్రంలో వ్యవసాయ శాఖ మణుగూరు ఏ.డి.టెక్ బాధ్యతలుగా ఉంటూ అడిసినల్ ఫుల్ ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ మంగ్గవారం నూతన బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు ఎప్పుడు అందు బాటులోనే ఉంటామని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2 లక్షల వరకు ఋణ మాపి చేస్తుందని దానిలో భాగంగా పట్టాలపై ఋణాలు మాపిల పై రైతులకు ఎటువంటి ఇబ్బంది ఉన్నా రైతువేదికల్లో మా సిబ్బంది మేము ఉంటామని వారన్నారు. రైతుల తమ వ్యవసాయ భూముల్లో వసే పంటలు మార్పిడి చేయాలని అలా చేయదంవలన పంట దిగుబడి ఎక్కువ వస్తుందని రైతులను వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానంతో ముందకు తీసుక వెళ్ళేలా ప్రయత్నం చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు వంశీ అనునలు పాల్గోన్నారు.

### అలుగు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి...

### నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలి...

**కామేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని నారాయణరెడ్డి కుంట అలుగు ఆక్రమణకు గురైందని తద్వారా కుంట కింద వేసిన వరినాట్లు కొట్టుకొని పోవడం వలన నష్టపోయామని బాధిత రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. ఆక్రమించుకున్న వారిపై చర్య తీసుకుని గత 6,70



సంవత్సరాలుగా ఏ విధంగా అయితే ఉన్నదో... అదే విధంగా అలుగు ప్రవహించే విధంగా చర్యలు తీసు కోవాలని ప్రభుత్వాన్ని మంగళవారం వారు కోరారు. నష్టపరిహారం కూడా చెల్లించాలని వేడుకుంటున్నారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్‌కు రైతులు లిఖితపూర్వకంగా విన్నవించారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీసీల ఆందోళన

### జిల్లా నుండి తరలివెళ్లిన బీసీలు



**సత్తుపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:**

బీసీల న్యాయ బద్ధమైన హక్కులు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్య సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద జరిగిన ఆందోళన కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుండి సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీసీలు తరలి వెళ్లారు. దేశ జన గణనలో కుల గణను నిర్వహించాలని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, బీసీలకు ఉన్న క్రిమీలేయర్‌ను తొలగించాలని, చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్ కల్పించి దానికి చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్‌లు పెంచాలని తదితర డిమాండ్‌లతో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టడం జరిగిందని ఎన్. శ్రీనివాస్, కృష్ణమాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు తేళ్ల రమేష్, గద్దె వెంకట రామయ్య, రామారావు, వెంకట కృష్ణ, నగేష్, రాజబాబు, ఖమ్మం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుండి బీసీలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## సత్తుపల్లి ఎంఈవోగా వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ

**సత్తుపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:**



సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారిగా వెంకటేశ్వరరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ నియామకపత్రాలను అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న బి. రాములు రఘునాథపురం ఎంఈవోగా బదిలీ పై వెళ్లారు. ఈయన స్థానంలో వచ్చినటువంటి వెంకటేశ్వరరావు ఇప్పటి వరకు వేంసూరు, చౌడవరం హెడ్‌మాస్టర్‌గా పనిచేసి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సత్తుపల్లి ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈయన సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండలాలకు ఎంఈవోగా బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది.

## 15వ బెటాలియన్‌లో ఘనంగా ప్రొ॥ జయశంకర్ జయంతి వేడుకలు



**సత్తుపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండల పరిధిలోని బి. గంగారం 15వ బెటాలియన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి చట్టర్జి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎన్నో ఉద్యమాలు చేసిన మహోన్నత వ్యక్తి అని, తెలంగాణ సిద్ధాంతాలు ప్రతి ఒక్కరిని ప్రభావితం చేసిన హమనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.

# నేరాలు-దారుణాలు

## గంజాయి కేసులో ఇద్దరికి జైలుశిక్ష

**కొత్తగూడెం లీగల్, ఆగస్టు 6 - ప్రభాతవార్త**

గంజాయి కేసులో ఇద్దరికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. అప్పటి ఎస్సై శ్రీకాంత్ తన డ్యూటీలో భాగంగా కూనవరం రోడ్డు సీఆర్‌పీ క్యాంపు భద్రాచలం టౌన్‌లో 2023 మే 29వ తేదీన వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ట్రాక్టర్‌పై ఒరిస్సా కు చెందిన మల్కనగిరి జిల్లా చిత్రకొండ పీఎస్ ట్రాక్టర్ డ్రైవర్ రఘునాథ్ ధనంజయత్, రబీంద్ర కార 485 కేజీల గంజాయి ప్యాకెట్లతో వస్తున్నారు. వీరిని ఆపి తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్లు గుర్తించి పట్టుకున్నారు. అప్పటి సీఐ నాగరాజు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ముగ్గురి సాక్షులను విచారించిన అనంతరం వారిపై కేసు రుజువు కావడంతో పది సంవత్సరాలు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ నిర్వహించారు.

## జోరువానలో కర్రకు కట్టి పేద మహిళ మృతదేహం తరలింపు



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 6 :**

మణుగూరు మండలంలో ఓ నిరుపేద, వికలాంగురాలైన మహిళ మృతదేహాన్ని కర్రకు కట్టి జోరువానలో స్మశానవాటికకు తరలించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని రామానుజవరం గ్రామానికి చెందిన రాసమల్ల సంధ్యరాణి అనే నిరుపేద మహిళ అనారోగ్యంతో మృతిచెందింది. కుటుంబసభ్యులు మృతదేహాన్ని స్మశానవాటికకు తీసుకువెళ్లేందుకు మణుగూరు మున్సిపాలిటీలో ఉన్న వైకుంఠరథాన్ని పంపించాలని కోరారు. ఇందు కోసం లెటర్ పెట్టుకోవాలని అధికారులు చెప్పడంతో లెటర్ ఇచ్చినప్పటికీ సకాలంలో వైకుంఠరథాన్ని పంపకపోవడంతో పాటు అధికారులెవ్వరూ స్పందించకపోవడంతో జోరువానలో మృతదేహాన్ని కర్రకు కట్టి స్మశానవాటికకు తరలించారు. వైకుంఠరథం కోసం ఎన్నిసార్లు మున్సిపాలిటీ అధికారులను కోరినా స్పందించలేదని, వెహికిల్ రావాలంటే రూ.1వెయ్యి ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు మృతురాలి కుటుంబసభ్యులు ఆరోపించారు. దీనిపై జిల్లా అధికారులు స్పందించి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## సత్తుపల్లి బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీనివాసరావు

**సత్తుపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:**



సత్తుపల్లి బ్రేక్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న యోగీశ్వర సింగ్ సెలవుపై వెళ్లడంతో ఈయన స్థానంలో ఖమ్మం బ్రేక్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జొన్నలగడ్డ నాగ శ్రీనివాసరావును సత్తుపల్లి ఇంచార్జి బ్రేక్ ఇన్స్‌పెక్టర్‌గా జొన్నలగడ్డ నాగ శ్రీనివాసరావును నియమిస్తూ ఉన్నతాధి కారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సత్తుపల్లి బ్రేక్ ఇన్స్‌పెక్టర్‌గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

## అమరవీరులకు ఘన నివాళి

**చండ్రుగొండ, ఆగస్టు 6 - ప్రభాతవార్త**

పేదల హక్కుల గొంతుక గుమ్మడి విఠల్‌రావు (గద్దర్)కు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్, జలీల్ ఖాన్, చుండూరు మాలల మారణ హోమంలో చనిపోయిన మృత వీరులకు ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. కెనరా బ్యాంకులో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి ఆ తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి పీడిత ప్రజల కోసం అభ్యుదయ భావాలవైపు మళ్లీ దోపిడీ, కూలి రేట్లు, కుల వివక్షత, నుంచి తాగు, సాగునీటి సమస్యపై ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, అంబేద్కర్ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన పల్లె కవి అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి బాబు, ఇల్లంగి యేసు, బడుగు కృష్ణవేని, అంతటి ఎల్లయ్య, తంబళ్ల మంగయ్య, ఎలమందల లక్ష్మణ్‌రావులు పాల్గొన్నారు.




## టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో ఆచార్యజయశంకర్‌కు ఘననివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



టీఎన్‌జీవోస్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో వారి కార్యాలయంలో ఆచార్య జయశంకర్ 90వ జయంతి సందర్భంగా ఘననివాళులు అర్పించారు. ముందుగా ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు పూలమాల వేసి మాట్లాడుతూ .. తెలంగాణ ఉద్యమంలో తొలి దశ నుంచి మలిదశ వరకు ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన వారిలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రగామి అని కీర్తించారు. అనంతరం జనరల్ సెక్రటరి గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ .. తెలంగాణ ఉద్యమానికి దశ దిశ సూచించి ఒక దిక్సూచిలా ముందుకు సాగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు, గాంధీ, లింగమూర్తి, అంజిబాబు, శ్రీనివాస్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## 13న గిరిజన నిరుద్యోగులకు శుభవార్త !

భద్రాచలం, ప్రభాతవార్త :



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈ నెల 13న (20) కంపెనీలతో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, మోర్, అపోలో ఫార్మసీ, నవత రోడ్డుట్రాన్స్‌పోర్ట్, పేటియం, వరుణ్ మోటార్స్, జీఎంఆర్ కార్గో, ఎల్‌ఐసీ ఇండియా, గ్లాండ్ ఫార్మా, కేఎస్ టేకర్స్, స్విగ్గి, వంటి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, విద్యార్హత పత్రాలు, జిరాక్స్ సర్టిఫికేట్‌లతో ఈ నెల 13న ఉదయం 9.30 గంటలకు గిరిజన భవనం ఐటిడిఏ భద్రాచలం ప్రాంగణం నందు జరిగే ఇంటర్వ్యూలో పాల్గొనాలని సూచించారు. అర్హత గల నిరుద్యోగ గిరిజన యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. పూర్తి సమాచారం కొరకు 8143840906,6302608905ల ఫోన్‌నెంబర్‌లను సంప్రదించాలని తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్‌లు వితరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో దార బాలాజీరావు అధ్యక్షతన సీలింగ్ ఫ్యాన్‌లను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఎప్పుడు సామాజిక కార్యక్రమాలలో ముందు ఉంటుందని అన్నారు. పిల్లలు బాగా చదివి వృద్ధిలోకి రావాలని ప్రెసిడెంట్ బాలాజీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ వరలక్ష్మి, సెక్రటరి విద్యాసాగర్, కోశాధికారి శ్రీనివాస్, ఇమ్మిడియేట్ ఫాస్ట్ ప్రెసిడెంట్ పి.మహాలక్ష్మి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ ఎలివెల రవికుమార్, మాజీ ప్రెసిడెంట్‌లు రఫీ, సభ్యులు చలపతి, పాషా, శేషుకుమార్, రామకృష్ణ, బాలు మహేంద్ర, పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోడు పట్టాలు కలిగిన గిరిజనులకే త్రిఫేజ్ విద్యుత్ సౌకర్యం

**-కాలినడకన వెళ్ళి పోడు సాగుభూములను పరిశీలించిన ఐటిడిఏ పీవో**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మారుమూల ఇరిజన గ్రామాలకు త్రిఫేజ్ విద్యుత్ సౌకర్యం సరిగ్గా లేక పంటలు పండించుకోవాలంటే వర్షాధార పంటలపైనే ఆధారపడి పంటలు పండించుకుంటున్నామని, పంట పొలాలకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తే రెండు పంటలు పండించుకుని మా కుటుంబాలను పోషించుకుంటామని గోపాలపూర్ గిరిజన తన దృష్టికి తీసుకుని వచ్చారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. మంగళవారం బూర్గంపహాడ్ మండలంలోని గోపాలపూర్ గ్రామంలోని రోడ్డు సౌకర్యం లేని పంటపొలాలను గ్రామం నుంచి మూడు కిలోమీటర్లు కాలినడకన వెళ్ళి పరిశీలించారు. ముందుగా గిరిజనుల పంట పొలాలకు కరెంటు సౌకర్యం కల్పించడానికి ఏం ఆటంకాలు ఉన్నాయని ఫారెస్టు అధికారులను గ్రామంలోని గిరిజన రైతులకు అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల పంట పొలాలకు కరెంటు లైన్ వేయాలంటే కొంత ఫారెస్టు భూమి ఆటంకంగా ఉందని, కరెంట్ లైన్ వేయడానికి 50 స్తంభాలు వేయాల్సి ఉంటుందని, అందుకు ఫారెస్టు అధికారులు అభ్యంతరం తెలుపుతున్నారని విద్యుత్ శాఖ అధికారులు, రైతులు పీవో దృష్టికి తీసుకుని వచ్చారు. ఫారెస్టు దగ్గరలో ఈ భూములకు కరెంటు సరఫరా ఇస్తే అడవి జంతువులకు హానీ కలవచ్చునని, ఎందుకంటే పంట పొలాలను అడవి పందులు, అడవి గేదెలు, ఇతర జంతువులు నాశనం చేస్తాయని, పొలాల చుట్టూ కరెంటు తీగలతో కంచె అమర్చే అవకాశం ఉందని, అందుకే కరెంట్ లైన్ ఇవ్వడానికి మొగ్గు చూపడం లేదని ఫారెస్టు అధికారులు పీవోకు వివరించారు. ఇరువురి వాదనలు విన్న తరువాత ఫారెస్టుకు ఆటంకం కలగకుండా గిరిజన రైతులకు కరెంటు సౌకర్యం కల్పిస్తే మోటార్లు బిగించుకుని రెండు పంటలు పండించుకుంటారని, అందుకు ఎవరికి నష్టం జరగకుండా ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన ఫారెస్టు అధికారులకు సూచించారు. పోడు పట్టాలు న్న గిరిజన రైతులకు మాత్రమే కరెంటు సౌకర్యం కల్పించాలని, గిరిజనేతరులు ఎవరైనా ఉంటే వారికి కరెంటు సౌకర్యం కల్పించడం జరగదని అన్నారు. ఫారెస్టు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మారుమూల అటవీ ప్రాంతాలకు దగ్గర ఉన్న గిరిజన రైతుల దుస్థితిని అర్థం చేసుకుని అడవి నష్టపోకుండా, జంతువులకు హానీ కలగకుండా, కరెంటు సరఫరా చేసే వెసులుబాటు కల్పించుకోవాలని ఆయన అన్నారు. గిరిజన రైతులు ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి పెట్టి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు వచ్చే పంటలను వేసుకోవాలని, ఫామ్ ఆయిల్ పంటలు, పండ్లతోటలు, మునగచెట్లు, చేపల చెరువులు ఏర్పాటు చేసుకుని అధిక రాబడి సంపాదించుకునే విధంగా రైతులందరూ సమిష్టి కృషితో వ్యవసాయం చేసుకోవాలని ఆయన అన్నారు. అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న గిరిజన గ్రామాలలోని గిరిజనులు అటవీ ఫలాలను ముఖ్యంగా ఇప్పపువ్వు సేకరణ లాంటివి సేకరిస్తే ఐటిడిఏ ద్వారా కొనుగోలు చేసే గిరిజనులకు ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తామని, చదువుకున్న గిరిన యువత ఆసక్తితో ముందుకు వస్తే ఇప్పపువ్వు ద్వారానూనె తీసే యంత్రం యూనిట్‌ను సబ్సిడీ ద్వారా అందిస్తామని అన్నారు. గిరిజన రైతుల కరెంటుకు సంబంధించిన సమస్యను త్వరలో ఫారెస్టు అధికారులతో సంప్రదించి ఎవరికి ఇబ్బందులు కలుగకుండా కరెంటు లైన్ ఇప్పించడానికి కృషి చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీఆర్‌వోఎఫ్‌ఆర్ శ్రీనివాస్, ఏపీవో పవర్ మునీర్‌పాషా, ఎఫ్‌ఆర్‌వో సురేష్, జీపీ సెక్రటరి రుక్మిణి, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, లైన్‌మెన్ శోభన్‌బాబు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ -బీఆర్ఎస్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ సిద్ధాంత కర్త, తొలి దశ, మలిదశ ఉద్యమాన్ని తీవ్రతరం చేసి తెలంగాణ సాధనకు మూలస్తంభంగా నిలబడ్డ వ్యక్తి, గొప్ప మేధావి కొత్తపల్లి జయశంకర్ సార్ అని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అకోజు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సాధించిన తెలంగాణలో ఆ ఫలాలు ప్రజలందరికి దక్కాలని చివరి వరకు తెలంగాణ కోసం నిలబడ్డ గొప్ప శిఖరం జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోలా రాజు, ఐనాల రామకృష్ణ, లంకపల్లి విశ్వనాథ్, బత్తుల నర్సింహులు, దానియేలు ప్రదీప్, యువరాజు, చిట్టిమల్ల అనిల్, తదితరులు అన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 100వ జయంతి కార్యక్రమం

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపరిధిలో బీఆర్ఎస్ పార్టీ సారపాక పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు తెలంగాణ ఉద్యమానికి ప్రాముఖ్య సిద్ధికర్త 1952 నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటి నది జలాల అసమాన పంపిణీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మూలకారణం ప్రొఫెసర్ జయశంకర్ అని, తెలంగాణ రాష్ట్ర సాధించే పోరాటంలో ముఖ్యపాత్ర పోషించిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేకాధికారిగా వెంకట్‌రెడ్డి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల ప్రత్యేకాధికారిగా వెంకట్‌రెడ్డి మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు బాధ్యతలు చేపట్టారు. ఈయన జిల్లా అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ జడ్పీటీసీల పదవికాలం ముగియడంతో బూర్గంపహాడ్ మండలానికి ఆయన ప్రత్యేకాధికారిగా నియమించారు. ఎంపీడీవో జములారెడ్డి పూలబొకే అందిచి స్వాగతం పలికారు.

## దుమ్ముగూడెం గోదావరి కరకట్ట మరమ్మత్తులు చేపట్టాలి

**-భద్రాచలం ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్ళిన కాంగ్రెస్ నాయకులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామం వద్ద ఉన్న గోదావరి కరకట్టకు గుంతలు ఏర్పడ్డాయని, గోదావరి వరదల సమయంలో ఆ గుంతల వల్ల గోదావరి వరద గ్రామంలోకి వచ్చే ప్రమాదం ఉందని, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకుని వెళ్ళారు. మంగళవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు మండలంలో నెలకొని ఉన్న కొన్ని ప్రధాన సమస్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. మండలంలో కరెంటు సమస్య, తాలిపేరు కాలువ వద్ద జడ్.వీరభద్రాపురం గ్రామ సమీపంలో ప్రధాన కాలువలో పెద్ద బండరాయి అడ్డుగా ఉందని, దీంతో సుమారుగా 400ల ఎకరాలకు సాగునీరు అందడం లేదని ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ ఇరిగేషన్ డీఈ మధుసూదన్‌రావు కరెంటు సమస్యపై ఏఈ మోహన్‌రెడ్డి, తదితర ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి దుమ్ముగూడెంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, మట్టా శివాజీ, పిలకా వెంకటరమణారెడ్డి, శ్రీధర్, శేఖర్, వెంకన్నరాజు, పెద్దిరాజు, వేమన వెంకటేశ్వర్‌రావు, కుమ్ము రంజిత్, గంగాధర్, నాగేశ్వర్‌రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రూ.3.50 కోట్ల మొదటి విడత రుణమాఫీ నిధుల పంపిణీ

**- పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూనంనేని**

*కొత్తగూడెం, ఆగస్టు 6 - ప్రభాతవార్త:* స్థానిక హౌసింగ్ బోర్డులో ఉన్న కొత్తగూడెం సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు అధ్యక్షతన రుణమాఫీ పథకం కింద రుణమాఫీ అయిన రైతులకు తిరిగి నూతన పంట రుణాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, డీసీసీబీ ఖమ్మం చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు ఇరువురు చేతుల మీదుగా రుణమాఫీ అయిన లబ్ధిదారులకు నూతన పంట రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ పథకం కింద రెండు విడతల్లో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాకు జమ చేసినందుకు గాను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతు రుణమాఫీ పథకంను రాష్ట్రంలో ఉన్న ప్రతీ రైతుకు అమలు చేయాలని, రుణమాఫీ పథకం అమలుపై, రైతులకు సరిపోయిన సమయంలో నూతన పంట రుణాలు మంజూరిపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ



సందర్భంగా డీసీసీబీ ఖమ్మం చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రైతులకు రుణమాఫీ చేయడంపై ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రైతు రుణమాఫీ అయిన రైతులకు తిరిగి పంట రుణాలను ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశంను జిల్లాలోని అన్ని సహకార సంఘాల్లో మాఫీ అయిన రైతులకు నూతన పంట రుణాలను ఇవ్వడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశంను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు మాట్లాడుతూ... సంఘంలో మొత్తం 902 మంది రైతులకు గాను రూ.3.50 కోట్లు రుణమాఫీ పథకం కింద రుణమాఫీ అయిన రైతులకు తిరిగి నూతన పంట రుణాలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూమి ఎక్కువ ఉన్న రైతులకు రుణం పెంచి ఇచ్చేందుకు గాను డీసీసీబీ బానయంకు ఖమ్మం నుంచి నిధులు అధికంగా ఇవ్వాలని, వాణిజ్య బ్యాంకులకు ధీటుగా మన సహకార బ్యాంకులలో కూడా క్రెడిట్ లిమిట్ ప్రకారం నిధులు ఇవ్వాలని, అప్పుడే సహకార సంఘాల మనుగడ సాగుతుందని, సహకార సంఘాల అభివృద్ధికి అందరి సహకారం అవసరం అన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు కాసాని ఐలయ్య, పీసీసీ మెంబర్ నాగ సీతారాములు, సంఘం ఉపాధ్యక్షుడు కూచిపూడి జగన్నాథరావు, బ్యాంకు మేనేజర్ శాంతిరాగమయి, సొసైటీ డైరెక్టర్లు బండి అమృతరావు, గుగులోత్ చందర్, కర్నాటకపు రాంచందర్‌రావు, తీట్ల విజయకుమారి, పోటు వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, కంటెం సత్యనారాయణ, మాజీ రైతు కన్వీనర్ భాగం మోహన్‌రావు, రైతులు మేదరమెట్ల బాబురావు, భాగం శేషభూషనం, రుణమాఫీ లబ్దిదారులు, రైతులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## రామచంద్ర కాలేజీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 6 - ప్రభాతవార్త:* మండల కేంద్రంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతిని నిర్వహించారు. హిస్టరీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.మధు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులరిపంచారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి మర్చిపోలేదని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన జయశంకర్‌ను ఎప్పుడూ తెలంగాణ ప్రజలు మర్చిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వనజా, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారి సులోచన పర్యటన



*చుంచుపల్లి, ఆగస్టు 6 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో రెండవ రోజు భాగంగా ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ శుభ్రపర్చుట, తాగునీటి క్లోరినేషన్ టెస్టులు నిర్వహించడం జరిగింది. రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఆర్‌డబ్ల్యూహెచ్ఎస్ గుర్తించి ముగ్గు పోయుట, కుంటలు చెరువులు వద్ద ట్యాంక్‌బండ్ తదితర ప్రదేశాల్లో చెత్తను తొలగించుట, పంచాయతీల్లో అన్ని రకాల పారిశుధ్య పనులు జరుగుతున్న విధానాన్ని మండల ప్రత్యేక అధికారి సులోచన పర్యటించి పరిశీలించారు. మండలంలోని బాబూక్యాంప్, విద్యానగర్, రామాంజనేయకాలనీ పంచాయతీలను సందర్శించి పరిశీలించారు. ఈ వర్షాకాలం నేపధ్యంలో క్లోరినేషన్ టెస్టు నఠర్వహించి నీటి సరఫరా చేయించి మంచినీరు సరఫరా అయ్యే విధంగా చూసుకోవాలని తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీడీవీ అశోక్‌కుమార్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఈజీఎస్ ఈసీ పిల్లి నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు సంజీవరెడ్డి, రమేష్, వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ ఆలోచనలతోనే నేటి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి

**- జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు**



*కొత్తగూడెం, ఆగస్టు 6 - ప్రభాతవార్త* ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలతోనే నేటి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైందని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. జెడ్పీ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతీయ విద్యావేత్త, సామాజిక కార్యకర్త, తెలంగాణ ఉద్యమానికి ప్రముఖ సిద్ధాంతకర్త, అతను 1952 నుంచి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని, నదీజలాల అసమాన పంపిణీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మూలకారణమని వెలుగెత్తి చాటిన మొట్టమొదటి వ్యక్తి అని కొనియాడారు. జయశంకర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన కృషిని తెలంగాణ ప్రజలందరూ ఎప్పటికీ మరువలేరని అన్నారు.

## వాయనాడ్‌వరద బాధితులకు రూ.60 వేల నగదు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

*చుంచుపల్లి, ఆగస్టు 6 - ప్రభాతవార్త:* వరదలు ముంచెత్తడంతో సర్వస్వం కోల్పోయిన కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ వరద బాధితులకు జిల్లాలోని పలు మండలాల్లో సేకరించిన వరద సహాయక నిధిని మంగళవారం సీపీఐ జాతీయ కార్యదర్శినారాయణకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషాలు అందించారు. మొదటి దఫా సేకరించిన రూ.60 వేల చెక్కును అందించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ ప్రజాసంఘాల శ్రేణులు నిధి వసూలు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాదరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, భూక్యా దస్రు, బోగ్రా కేశవరావు, నయీం ఖురేషిలు పాల్గొన్నారు.

## ముహ్వా విజయబాబుకు ఘన సన్మానం



*కొత్తగూడెం, ఆగస్టు 6 - ప్రభాతవార్త:* , రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్‌గా మువ్వా విజయబాబుని నియమించిన సందర్భంగా సత్తుపల్లిలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, క్రాంతికుమార్, భట్టి విక్రమార్క, భీముడు, మేంగని అశోక్, కాసర్ల సమ్మయ్య, జేవీఆర్‌వోసీ పిట్ కార్యదర్శి రామారావు, ఎండీ సత్తార్‌పాషా, కోటి, సుబ్బారెడ్డి, రషీద్, మురళి, అఫ్రోజ్, రవికుమార్, నాజర్, శ్రీధర్, శ్రీకాంత్, చారీ, బెన్నీ,. నరసింహులు, మహేష్, రవి, రాంబాబు, రమేష్, శ్రీకాంత్, రాజేందర్, రాజు, సతీష్, రామకృష్ణ, రవిశంకర్‌లు పాల్గొన్నారు.

## జెడ్పీ చైర్మన్‌కు పదవీ విరమణ సన్మానం

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 6 - ప్రభాతవార్త:*



జెడ్పీ పాలకవర్గం సభ్యుల పదవీ కాలం ముగియడంతో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావును ఘనంగా సత్కరించారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని ఆయనకు శాలువ కప్పి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తూము చౌదరి, పెద్దబాబు, పూనెం శ్రీనివాసలు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా డీపీవో

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 6 - ప్రభాతవార్త:*



మండల ప్రజాపరిషత్ పాలన ముగియడంతో జిల్లాలోని అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు లక్ష్మీదేవిపల్లి మండల ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మండల అధికారులతో సమావేశం నిర్వహించారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

*చండ్రుగొండ, ఆగస్టు 6 - ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన చండ్రుగొండలోని రైతు వేదికలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సదస్సును ఏర్పాటు చేసినట్లు ట్రాన్స్‌కో ఏఈ నర్సింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ ఎన్‌వీ వేణుగోపాలాచారీ, మెంబర్ ఆఫ్ టెక్నికల్ రమేష్, మెంబర్ ఆఫ్ ఫైనాన్స్ ఆర్.చరణ్‌దాస్, ఇండిపెండెంట్ మెంబర్ నరేందర్‌లు హాజరవుతారన్నారు. విద్యుత్ కనెక్షన్ల పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చుట, ఓల్టేజ్ హెచ్చుతగ్గులు, ఇలా అనేక సమస్యలను ఈ సదస్సులో పరిష్కరించబడతాయని అన్నారు. వినియోగదారులు పాల్గొనాలని కోరారు.

## ఘనంగా జయశంకర్ జయంతి



*చండ్రుగొండ, ఆగస్టు 6 - ప్రభాతవార్త:* ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

# జెడ్పీ ఛైర్మన్‌గా చేసిన సేవలు నా రాజకీయ జీవితానికి తృప్తిని కలిగించాయి

## - జెడ్పీ ఛైర్మన్ కంచర్ల

*కొత్తగూడెం, ఆగస్టు 6 - (ప్రభాతవార్త)*

జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా తన పదవీ కాలం ఈ రోజుతో పూర్తవుతున్న సందర్భంగా కార్యాలయ సిబ్బందితో జెడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన రాజకీయ జీవితంలో ఎన్నో పదవులలో పనిచేసే అవకాశం పొందానని, తెలంగాణ ఉద్యమంలో కూడా కీలకపాత్ర పోషించానని అన్నింటికీ మించి ఈ 8 నెలల కాలంలో జిలాలన పరిషత్ ఛైర్మన్‌గా పనిచేసిన అనుభవాలు తనకు తృప్తిని కలిగించాయని నాకు ఎప్పటికీ గుర్తు ఉంటాయని అన్నారు. తాను వైస్ ఛైర్మన్‌గాను, డిసెంబర్ 9వ



తేదీన నుంచి ఛైర్మన్‌గా పనిచేశానని, ఐదు సంవత్సరాల కాలంలో జిల్లా పరిషత్‌లో పనిచేసిన అధికారులు, ఉద్యోగులు చాలా చక్కగా పనిచేశారని, జిల్లా అభివృద్ధిలో బాగా సహకరించారని అన్నారు. జిల్లా పరిషత్‌లో పనిచేసిన ప్రతీ ఉద్యోగిని నేను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని, ఉద్యోగులు కూడా తమ ఇండ్లల్లో ఏ శుభకార్యం జరిగిన తనను ఆహ్వానిస్తే తప్పక హాజరవుతానని అన్నారు. కార్యాలయంలో పనిచేసే సిబ్బంది మాట్లాడుతూ... చక్కటి మానవతా దృక్పదంతో నిర్మలంగా సిబ్బంది అందరినీ కుటుంబ సభ్యులు లాగా చూసుకుంటూ ఛైర్మన్ ప్రభుత్వ పనిచేయించుకున్నారని, ఇలాంటి ఛైర్మన్ హయాంలో పనిచేయడం మా అందరికీ చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఛైర్మన్ భవిష్యత్తులో ప్రజలకు సేవ చేసేందుకు మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఛైర్మన్‌ను సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో చంద్రశేఖర్, కార్యాలయ సూపరింటెండెంట్స్ కే.అరుణ, వీబీవీకే ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్స్, వెల్డి ప్రసాద్, మహ్మద్ నయీం, ఛైర్మన్ క్యాంపు క్లర్క్ వై.శ్రీకాంత్‌రెడ్డి, పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్వాసితులకు కేటాయించిన స్థలాల్లో భూమిపూజ





*రుద్రంపూర్, ఆగస్టు 6 - (ప్రభాతవార్త)*

కొత్తగూడెం ఏరియాలోని మాయాబజార్, వనమానగర్, ఎస్ఆర్‌టీ ఏరియా, గొల్లగూడెంలోని రైల్వే భూ నిర్వాసితులకు కేటాయించిన ఇంటి స్థలాల్లో లబ్ధిదారులు మంగళవారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరికి కొత్తగూడెంలో సర్వే నంబర్ 143లో భూమిని 347 మందికి ఒక్కొక్కరికి 100 గజాల చొప్పున ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని భూమిపూజ చేశారు. సుమారు 30 మందికి వారికి కేటాయించిన స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు భూమిపూజ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం శాలెంరాజు, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, ఏజీఎం సివిల్ రామకృష్ణ, జీకేవోసీ పీవో శ్రీరమేష్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ తావుర్యా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మాయాబజార్, వనమా నగర్, రుద్రంపూర్ మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పోరాట ఫలితమే ఎస్ఆర్‌టీ కాలనీ నిర్వాసితులకు ఇండ్ల స్థలాలు

### - పక్కా గృహాల మంజూరుకు కృషి చేస్తా
### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



*కొత్తగూడెం, ఆగస్టు 6 - (ప్రభాతవార్త)*

పోరాటాలు, సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి చేసిన ఫలితంగానే రుద్రంపూర్ ఎస్ఆర్‌టీ కాలనీ నిర్వాసితులకు ఇండ్ల స్థలాలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎస్ఆర్‌టీ కాలనీ నిర్వాసితులకు గంగాహుస్సేన్ బస్తీ సమీపంలో కేటాయించిన స్థలాల్లో భూమిపూజ నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ... ఎస్ఆర్‌టీ కాలనీలో నివసించే మాజీ కార్మికులు, మాజీ కారుణ్యకుల కుటుంబాలు, పేదలను సింగరేణి యాజమాన్యం ఖాళీ చేయించి ఇండ్లను కూల్చివేయడంతో ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని పలుమార్లు ఆందోళనలు నిర్వహించి అధికారులకు వినతులు అందించడంతో గంగాహుస్సేన్ బస్తీలో ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని అన్నారు. వీరికి పక్కా గృహాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో సింగరేణి యాజమాన్యం మున్సిపల్ శాఖ మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం శాలెంరాజు, ఛైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కౌన్సిలర్ అనీల్, బోయిన విజయ్‌కుమార్, ప్రసాద్, యూసుఫ్‌లు పాల్గొన్నారు.

## న్యాయవాదులపైన జనగామ సీఐ భౌతిక దాడికి ఖండన



*కొత్తగూడెం లీగల్, ఆగస్టు 6 - (ప్రభాతవార్త)*

జనగామా జిల్లాలో సోమవారం ఒక వృద్దురాలు అయిన తన క్లైంట్‌కి సంబంధించిన ప్లాట్ విషయంలో జనగామ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తన క్లైంట్‌కు సంబంధించిన విషయంపై చర్చించే సందర్భంలో సీఐ రఘుపతి, పోలీస్ సిబ్బంది అన్యాయంగా న్యాయవాద దంపతులు అమృతరావు, కవితలపై దాడి చేయడం జరిగింది. ఈ దాడిని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. వరుసగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు., పోలీస్ అరాచకాన్ని తీవ్రంగా ఖండించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా భవిష్యత్తులో తీవ్ర కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. బార్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, రవిచంద్ర, సాధిక్‌పాషా, రవికుమార్, నల్లమల్ల ప్రతిభ, ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి



*రుద్రంపూర్, ఆగస్టు 6 - (ప్రభాతవార్త)*

తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 90వ జయంతిని ఏరియా జీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఆయన కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, ఐఎన్‌టీయూసీ నుంచి ఎండీ రజాక్, అధికారులు రామకృష్ణ, హనా సుమలత, యోహాను, సత్యనారాయణ, మాధవ్, శ్రావణ్‌కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష విజయవంతం కోసం రక్తదానం

*ఆళ్ళపల్లి ఆగస్టు 06 (ప్రభాతవార్త):*



ఓల్డ్ పెంచన్ స్కీం టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్‌లో ఎస్జీటీలకు ఓటు హక్కుకోసం 108 రోజుల ఫలహరదీక్ష లో భాగంగా మంగ్లవారం సీనియర్ ప్రెస్‌క్లబ్ చేయుత స్వచ్ఛంద సంస్థ అద్వర్యంలో మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు పాషా అన్నారు.108 రోజుల దీక్ష ప్రారంభమై ఇప్పటికే 37 రోజులు అవుతున్నదని రాష్ట్రస్థాయిలో అన్ని వర్గాలు మద్దతు తనకు లబిస్తుందని వారన్నారు. తాను చేస్తున్న దీక్షకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిచే వరకు ఇలాంటి దీక్షలు ఎన్నో చేబడతానని వారన్నారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## రామచంద్రపురం పాఠశాలలో జయశంకర్ జయంతి



*పాల్వంచ టౌన్, ఆగస్టు 6 - (ప్రభాతవార్త):*

మండలంలోని రామచంద్రాపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రమేష్‌రాథోడ్ పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన సిద్ధాంత కర్త, అలుపెరుగని పోరాటం చేసి అందరిని ఏకం చేసిన మహామనిషి జయశంకర్ సార్ అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో పయనించాలని అన్నారు. ఆయన సిద్ధాంతాలే రాష్ట్ర సాధనకు కారణమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కార్తీక్, అంగన్‌వాడీ టీచర్ వెంకటలక్ష్మీ, ఏఎన్ఎం సీత, హెప్సిబా, వెంకటరమణ, కిషన్, రాంబాయి, వెంకట నర్సమ్మ పాల్గొన్నారు.

## మండల ప్రత్యేకంగా అధికారిగా ఇండస్ట్రీయల్ జీఎం

*పాల్వంచ రూరల్, ఆగస్టు 6 - (ప్రభాతవార్త):*



ఎంపీపీల పాలన ముగియడంతో మండలాలకు ప్రత్యేక అధికారులను కలెక్టర్ నియమించారు. ఈ నేపద్యంలో పాల్వంచ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా ఇండస్ట్రీయల్ జీఎం తిరుపతయ్యను నియమించారు. మంగళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో తన పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



*పాల్వంచ రూరల్, ఆగస్టు 6 - (ప్రభాతవార్త):*

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, దోమల నివారణకు ఇంకుడు గుంటలు చక్కటి పరిష్కారం అని మండల ప్రత్యేక అధికారి తిరుపతయ్య అన్నారు. మండలంలోని బసవతారకం కాలనీ పంచాయతీలో పచ్చదనం స్వచ్ఛదనంలో భాగంగా ప్రజలను కలుసుకొని పలు విషయాలను వివరించారు. భగీరథ నీటి స్వచ్ఛతను పరిశీలించారు. నీళ్లు ఆగే ప్రదేశంలో ఇంకుడు గుంటలు తీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో నారాయణ, ఏపీవో రంగా, ఏపీఎం రాంబాబు, కార్యదర్శి రాంబాబు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

*పాల్వంచ, ఆగస్టు 6 - (ప్రభాతవార్త):*



కేటీపీఎస్ 5వ దశ ఎంసీఆర్ హాల్‌లో చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జయశంకర్ స్ఫూర్తితో కార్మికులు, ఇంజనీర్లు పనిచేసి సంస్థకు, రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు వెంకటేశ్వర్లు, జీవీ ధర్మారావు, పి.కృష్ణ, మోక్షవీర్, డీవైసీసీఏ రామారావు, ఎస్‌పీఎఫ్ ఆరసవ రత్నారావులు పాల్గొన్నారు.

## పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలోకి వరదనీరు
## అవస్థలు పడిన విద్యార్థులు, ఉపాధ్యాయులు




**కామేపల్లి, ఆగస్టు 6 (ప్రభాతవార్త):**
కామేపల్లి మండలం మద్దిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలోకి మంగళవారం కురిసిన వర్షానికి వరద నీరు వచ్చి చేరడంతో ఇటు విద్యార్థులు... అటు ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్, సిబ్బంది, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తీవ్ర అవస్థలకు లోనయ్యారు.వర్షం వచ్చిన ప్రతిసారి నీటితో నిండి చిన్నపాటి చెరువులను పాఠశాల, అంగన్వాడీ కేంద్రం తలపిస్తున్నాయి.ఈ విషయమై ఇటు ప్రభుత్వం... అటు సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనేవిమర్శలు వ్యక్తం మౌతున్నాయి.దీంతో వారు పడుతున్న బాధలు చెప్పలేని విధంగా ఉన్నాయి.గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి ఇక్కడ నెలకొని ఉంది.ఇప్పటికైనా ఈ విషయమై ప్రభుత్వం, అధికార యంత్రాంగం, ముఖ్యంగా విద్యాశాఖాధికారులు స్పందించి సత్వరమే సమస్య పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకోవాలని, తద్వారా ఇబ్బందులను నివారించాలని గ్రామస్తులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మహిళలు, యువజనులు డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



### జూనియర్ కళాశాలకు తక్షణమే లెక్చరర్స్ను నియమించాలి

**వేంసూరు, (ప్రభాతవార్త):**



వేంసూరు మండలంలోని కందుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తక్షణమే అధ్యాపకులను నియమించాలని ఆధార్పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటె కేశవ్ గౌడ్ విద్యార్థులతో కలిసి ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ముందు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో అధ్యాపకులు లేక విద్యార్థినీ, విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని, జూనియర్ కళాశాల అంటేనే భవిష్యత్కు తొలి మెట్టు అని అలాంటి విద్యా బోధన ఉండాల్సిన కళాశాలలో లెక్చరర్స్ లేకపోతే విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి, విద్యాశాఖ ప్రిన్సిపల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు రాష్ట్ర మంత్రులు ఉన్నప్పటికీ అధ్యాపకులను నియమించకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయిలు స్పందించి కళాశాలలో లెక్చరర్స్ను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాల్గొన్నారు.

### ప్రైవేట్ ఉపాధ్యాయులంటే ప్రభుత్వానికి చిన్న చూపా...

**చింతకాని, ఆగస్టు 6, (ప్రభాతవార్త):**
ప్రైవేట్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులంటే ప్రభుత్వానికి సీఎం రేవంతెడ్డికి చిన్నచూపు ఏంటని ప్రైవేట్ అసోసియేషన్ నాయకులు వి కోటేశ్వరరావు మంగళవారం పేర్కొన్నారు. నాగులవంచ శ్రీగ్లోబల్



హైస్కూల్లో ప్రైవేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్రెడ్డి వ్యాఖ్యాలకు వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వి కోటేశ్వరరావు మాట్లాడుతూ.... ప్రైవేట్ స్కూల్లో పనిచేసే ఉపాధ్యాయులందరూ అర్హత కలిగిన వారే ఉన్నారని, అలాంటి ప్రైవేట్ ఉపాధ్యాయులను కించపరిచే విధంగా ముఖ్యమంత్రి హోదాలో ఉండి అనుచిత వ్యాఖ్యాలు చేయటం సరైనది కావన్నారు. సీఎం రేవంత్రెడ్డి వ్యాఖ్యాలు వెంటనే వెనక్కు తీసుకొని ప్రైవేట్ ఉపాధ్యాయులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ అసోసియేషన్ నాయకులు తన్నీరు రామారావు, చేపలమాడుగు తిరుపతిరావు, వాహిని, దరెల్లి మురళి, కృష్ణ, పవన్, వెంకట్రావు, సాహితి, త్రివేణి, ఉమా, బేబీ, సుష్మ, మహేశ్వరి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## పథకం ప్రకారమే అర్ధరాత్రి దోపిడీ...

- అనిశెట్టిపల్లి వద్ద అర్ధరాత్రి దారిదోపిడీ కేసును ఛేదించిన పోలీసులు
- పూర్తి వివరాలు వెల్లడించిన డీఎస్పీ రెహమాన్
- పోలీసులను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్రాజు



**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 6 - (ప్రభాతవార్త):**
అనుకున్న పథకం ప్రకారమే కథ, స్క్రీన్ప్లే, దర్శకత్వం లాగా నలుగురు కలిసి ఓ మహిళ సాయంతో దారి దోపిడీకి పాల్పడిన కేసును పోలీసులు ఛేదించారు. అర్ధరాత్రి సమయంలో జరిగిన దారిదోపిడీ గురించి తెలిసిన వారు ఉలిక్కిపడ్డారు. ఇందుకు పాల్పడిన వారిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ వివరాలు వెల్లడించారు. మంగళవారం ఉదయం లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి తన సిబ్బందితో రేగళ్ల రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక మోటార్ సైకిల్పై ఒక మగ వ్యక్తి సోడెపోగు నాగేంద్రబాబు అలియాస్ మల్లయ్య, ఆడ వ్యక్తి పడిగ బేబి అలియాస్ సాయిశ్రీలు అనుమానాస్పదంగా రేగళ్లవైపు నుంచి వస్తూ వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసు వారిని చూసి మోటార్ సైకిల్ను వెనుకకు తిప్పుకొని పారిపోయే ప్రయతనం చేయగా వారిని పట్టుకోవడం జరిగింది. అనంతరం విచారణ జరుపగా వారు చేసిన నేరం ఒప్పుకున్నారు. వీరిద్దరితో పాటు వారి స్నేహితులు అయిన ఇర్ఫాన్, అరవింద్, దుర్గాప్రసాద్లతో కలిసి గత నెల 1వ తేదీన అనిశెట్టిపల్లి గ్రామం దగ్గరలో ఉన్న పీతిరిగుట్ట వద్ద అటవీ ప్రాంతంలో ఒక వ్యక్తిని కొట్టి అతన్ని దగ్గర నుంచి దోచుకున్న కేసులో పడిగ బేబి అలియాస్ సాయిశ్రీకి ఆమె తిరుపతితో ఉన్న పరిచయంతో అతనికి ఫోన్ చేసి అదే రోజు కొత్తగూడెం పిలిపించుకొని అతని కారులోనే కొత్తగూడెంలో తిరుగుతూ ఆమె అనుకున్న పథకం ప్రకారం నాగేంద్రబాబు అలియాస్ మల్లన్నకు ఫోన్ చేసి వాళ్లను ఫాలో అవ్వమని చెప్పారు. సోడెపోగు నాగేంద్రబాబు అలియాస్ మల్లన్న, ఇర్ఫాన్, అరవింద్, దుర్గాప్రసాద్లు కలిసి రెండు మోటార్ బైక్లతో వారిని ఫాలో అవుతుండగా పడిగ బేబి అలియాస్ సాయిశ్రీ తిరుపతిని మాటల్లో పెట్టి అతన్ని కారులోనే అనిశెట్టిపల్లి గ్రామం దగ్గరలో ఉన్న పీతిరిగుట్ట వద్దకు తీసుకొని వెళ్లి కారును ఆపించి అక్కడే అటవీ ప్రాంతంలో లోపలికి తీసుకుని వెళ్లగా అక్కడ సోడెపోగు నాగేంద్రబాబు అలియాస్ మల్లన్న, ఇర్ఫాన్, అరవింద్, దుర్గాప్రసాద్లు తిరుపతి ముఖంపై వారితో తెచ్చుకున్న కారంను చల్లి అతనితో పాటు అతన్ని నమ్మించుటకు బేబిని కూడా చేతులతో కొట్టి తిరుపతి దగ్గర ఉన్న గోల్డ్ చైన్ను నాగేంద్రబాబు అలియాస్ మల్లన్న, బంగారపు ఉంగరంను దుర్గారావు, సెల్ఫోన్, కారు తాళాన్ని ఇర్ఫాన్, రూ.15 వేలు నగదును అరవింద్ లాక్కున్నారు. అదే విధంగా తిరుపతికి అనుమానం రాకుండా ఉండేందుకు బేబి మొబైల్ ఫోన్ను కూడా గుంజుకున్నారు. తిరుపతి కంట్లో కారం పడటం వల్ల అతను అక్కడే ఉండగా బేబి అక్కడి నుంచి బయటకు కొద్ది దూరం రాగా వీళ్ల నలుగురు కలిసి ఆమెను తీసుకొని బొమ్మనపల్లి నుంచి కారుకొండ రామవరం మీదుగా విద్యానగర్ కాలనీకి వెళ్లి అక్కడి నుంచి ఎవరి ఇండ్లకు వారు వెళ్లిపోయారు. మరుసటి రోజూ 2వ తేదీన వీళ్లు అందరూ బేబి, నాగేంద్రబాబు, ఇర్ఫాన్, అరవింద్, దుర్గాప్రసాద్తో పాటు వీళ్ల స్నేహితులు దామోదర్ పాల్వంచలో కలుసుకొని తిరుపతి వద్ద నుంచి బలవంతంగా తీసుకున్న గోల్డ్ చైన్ను బేబికి ఇచ్చి దోచుకున్న రూ.15 వేలను అందరూ పంచుకున్నారు. అయితే తాజాగా మంగళవారం నాగేంద్రబాబు, అరవింద్, ఇర్ఫాన్, దుర్గాప్రసాద్లను బేబి కిరాయికి ఉంటున్న ఇంటి దగ్గరకు మోటార్ సైకిల్పై వెళ్లి ఇంకా డబ్బులు కావాలని అడుగగా, బేబి గట్టుమల్లలో ఉన్న వాళ్ల ఇంటి దగ్గర తిరుపతి దగ్గర నుంచి తీసుకున్న చైన్ను దాచి పెట్టానని, దాని అమ్మి వచ్చిన డబ్బులు ఇస్తానని చెప్పగా నాగేంద్రబాబు, బేబిలు కలిసి బైక్పై వెళ్లి చైన్ తీసుకొని రావడానికి వెళ్లారు. గట్టుమల్లకు వెళ్లి బంగారు చైన్ తీసుకొని తిరిగి వస్తూ ఉండగా రేగళ్ల రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తునత పోలీసు వారు అనుమానంతో పెట్టుకొని విచారించగా జరిగిన విషయాలు చెప్పి నేరాన్ని అంగీకరించారు. అక్కడ వారిద్దరిని పోలీసు వారు అదుపులోకి తీసుకొని బేబి కిరాయికి ఉంటున్న ఇంటి దగ్గరకు వెళ్లి అక్కడ ముగ్గుర్ని అనగా అరవింద్, దుర్గాప్రసాద్, ఇర్ఫాన్లను పోలీసు వారు పట్టుకొని విచారించగా వారు కూడా వారి నేరాన్ని ఒప్పుకున్నారు. ఈ కేసును సాంకేతికత ఉపయోగించి చాకచక్యతను ప్రదర్శించిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సైలు ప్రవీణ్, సుమన్, రామారావు, వారి సిబ్బందిని, అదే విధంగా లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్రాజు ప్రత్యేకంగా అభినందించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## బోడేపూడి మరణించేవరకు ప్రజాసేవలోనే గడిపారు: పొన్నం



**మధిరరూరల్, ఆగస్టు 6, (ప్రభాతవార్త):**
మధిర మాజీ ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వరరావు మరణించేవరకు ప్రజాసేవలోనే గడిపారని సీపీఎం రాష్ట్ర నాయకుడు పొన్నం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో సీపీఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో వెంకటేశ్వరరావు 27వ వర్ధంతి సభను శాఖ కార్యదర్శి బాదినేని వెంకటనర్సయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బోడేపూడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1985, 1989, 1994ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు మధిర ఎమ్మెల్యేగా విజయం సాధించారని, మధిర అభివృద్ధి బోడేపూడి నుంచే ప్రారంభమైందన్నారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులూ నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబునాయుడు ఉన్న సమయాల్లో బోడేపూడి ఎమ్మెల్యేగా, సీపీఎం శాసనసభాపక్ష నేతగా వ్యవహరించారని పేర్కొన్నారు.మధిర నియోజకవర్గ ప్రజలు మంచినీటి సమస్యతో ప్రధానంగా ఫ్లోరైడ్ నీటితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శాసనసభలో బోడేపూడి ప్రస్తావించారు. ఫ్లోరైడ్ నీటిని తాగం వల్ల కాళ్ల వాపులు వస్తున్నాయని స్వయంగా తన కాళ్లను శాసనసభలో చూపించారని గుర్తుచేశారు. దాంతో వైరా చెరువులో పైలెట్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసి మధిర నియోజకవర్గంలోని 104గ్రామాలకు మంచినీటిని సరఫరా చేశారన్నారు. బోడేపూడి మరణానంతరం మంచినీటి పైలెట్ ప్రాజెక్టుకు బోడేపూడి సుజల స్రవంతి పథకంగా నామకరణం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మందా సైదులు, నాయకులు మద్దాల ప్రభాకర్, వూట్ల శంకర్రావు, అంగడాల అమరయ్య, వాడిత్యలాలు, షేక్.ఖాసీం, షేక్.సైదులు, మస్తాన్, తేజావత్ వజ్రమ్మ, లాల్సాహెబ్, నవీన్ పాల్గొన్నారు.

### గ్రామీణ తపాలా శాఖ సేవలు సద్వినియోగం



**ముదిగొండ ఆగస్టు 06, (ప్రభాతవార్త):**
గ్రామీణ తపాలా శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్స్పెక్టర్ కె.గోపీనాథ్ ఖమ్మం సౌత్ సబ్డివిజన్ పరిధిలోని వమ్మి గ్రామంలో గోకినేపల్లి సబ్పోస్టాఫిస్ నందు డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖలో లభిస్తున్న అన్ని రకాల పివోయస్బి ఇన్సూరెన్స్ బాంకింగ్ సేవలను వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. పోటీ ప్రపంచంతో తపాలా శాఖ ప్రజలకోసం చిన్నమొత్తాల పొదుపు సేవింగ్ అకౌంట్ పిపియఫ్, టిడి, యస్సియస్యస్, యంయస్యస్సి, రికరింగ్ ద్వారా అధిక వడ్డీ జీవిత భీమా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రొఫెషనల్ డిగ్రీ ఉన్నవారు పథకంలో అర్హులని తక్కువ ప్రీమియంతో అధిక బోనస్ పొందవచ్చని పేర్కొన్నారు. ఐపిపి ద్వారా జనరల్ ఇన్సూరెన్స్ ఏడాదికి రు.520 ప్రీమియం చెల్లిస్తే రు.10 లక్షల భీమా రు.755 ప్రీమియం కింద రు.15 లక్షలు వినియోగదారులు పొందవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యంవోయస్ పి.నాగేశ్వరరావు, యం.లక్ష్మణ్, యస్పియం కనకయ్య, బిపియం, ఎబిపియం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత

## - ప్రైవేట్ ఆస్పత్రి వైపు పరుగులు పెడుతున్న రోగులు - పట్టించుకోని అధికారులు

చంద్రుగొండ, ఆగష్టు 6 – ప్రభాతవార్త: మండల కేంద్రమైన చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్నీ కొరతలే.. మొన్నటి వరకు సిబ్బంది కొరత ఉండగా ప్రస్తుతం ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మందులు లేవంటూ ప్రైవేట్ ఆస్పత్రులకు అధికార సిబ్బంది పంపించి కమీషన్లు తీసుకుంటున్నట్లు సమాచారం. ఆదివారం ప్రభుత్వ ఉపాధ్యాయుడు దగ్గు, జలుబు, జ్వరంతో ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా ఇకనకడ జలుబుకు తప్పవేరే మందులు లేవంటూ తెలపడంతో అవాక్కైన ఆ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రభాతవార్త ముందు తన బాధను వెళ్లబోసుకున్నాడు. వివరాలిలా ఉన్నాయి... చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన వాసం సీతారాములు అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆదివారం ఉదయం సుమారు 11.15 గంటల సమయంలో తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఆరోగ్య కేంద్రానికి వెళ్లాడు. విధుల్లో ఉన్న సిబ్బంది ఒకరు ఉపాధ్యాయుడు ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని ఇక్కడ జలుబుకు తప్ప వేరే మందులు ఏమీ లేవంటూ సమాధానం ఇచ్చారు. ఇప్పుడే కాదు గత కొన్ని నెలల నుంచి ఈ ఆస్పత్రిలో సరైన మందులు లేవంటూ నిర్లక్ష్యపు సమాధానం తెలపడంతో ఉపాధ్యాయుడు సంబంధిత అధికారులకు తెలప లేదా, లేక మీరు ఆర్డర్ పెట్టలేదా పెట్టిన రాలేదా




అన్న ప్రశ్నకు మేము ఆర్డర్ పెట్టేది లేదు వచ్చినప్పుడు ఇవ్వడం మాత్రమే అంటూ కావాలంటే జలుబుకు టాబ్లెట్ ఇస్తా లేదంటే ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాలంటూ కనీసం పేరును సైతం నమోదు చేయకుండా పంపించారంటూ టీచర్ తెలిపారు. కొన్ని నెలల నుంచి మందులు కొరత ఉన్న బయటికి పొక్కకుండా గోప్యంగా ఉంచడంపై అనుమానాలతో పాటు పలు విమర్శలు గుప్పుమంటున్నాయి. గ్రామాల్లో ఆయాలు అంగన్‌వాడీ టీచర్లు ఇళ్లల్లో సర్వే చేసి జ్వర పీడితులను ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలంటూ ప్రచారం చేస్తున్నారు. తీరా ఆరోగ్య కేంద్రానికి వెళితే అక్కడ మందులు లేవంటూ సమాధానం. దీంతో ప్రైవేట్ ఆస్పత్రులకు రోగులు పరుగులు పెడితే అక్కడ ఇల్లు, ఒళ్లు గుల్లవుతుందంటూ ఉపాధ్యాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజుల క్రితమే తన భార్య అనారోగ్యానికి వల్లల్లో ఖర్చు అయి తీవ్రంగా నష్టపోయామని, తెలుపుతూ ప్రభుత్వం లక్షల రూపాయలు జీతాలు ఇచ్చి పేద ప్రజల ప్రాణాలు కాపాడాలని డాక్టర్లను నియమిస్తే వీరు స్థానికంగా ఉండకుండా వేరే మండలాలు, జిల్లాల నుంచి రావడం వల్ల ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని టీచర్ డిమాండ్ చేశారు.

**- ఏ మందులు లేవని చెప్పడం విడ్డూరంగా ఉంది : ఉపాధ్యాయుడు వాసం సీతారాములు**



ఆదివారం చంద్రుగొండ పీహెచ్‌సీకి వెళ్లగా జలుబుకు మాత్రమే మందులు ఉన్నాయని, ఇంక ఏ మందులు లేవని నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం బాధ కలిగించింది. ఇప్పుడే కాదు కొన్ని నెలల నుంచి మందులు లేవంటూ సమాధానం ఇచ్చారు. కనీసం పేరు కూడా నమోదు చేయకుండానే నన్ను పంపించేశారు. ఇదేమిటని అడిగితే సరైన సమాధానం కూడా ఇవ్వడం లేదు. మారుమూల గ్రామాల నుంచి వచ్చే ప్రజల పట్ల సిబ్బంది తీరు ఎలా ఉందో అర్థమవుతోంది.



# ఆచార్య జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం, ఆగష్టు 6,ప్రభాతవార్త: ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, జిల్లా అధికారులు, కలెక్టర్ ఏవో అరుణ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో చల్ల కృష్ణ

కార్పొరేషన్, ఆగష్టు 6, ప్రభాతవార్త:



నగర పాలక సంస్థ పరిధిలోని 59వ డివిజన్ దానవాయిగూడెం ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల కృష్ణ చేసిన సేవా కార్యక్రమలు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. దానవాయి గూడెంలో గత 20రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాల్లో రోడ్లన్ని జల మయమయ్యాయి. పరిశీలించిన చల్ల కృష్ణ సేవా దృక్పదంతో వెంటనే స్పందించి సొంత ఖర్చులతో 10ట్రాక్టర్లతో మొరం పోయించారు. ఇలా ఆ డివిజన్లలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. డివిజన్ కాలనీకి చెందిన తాడోజు కృష్ణమాచారి మరణించడంతో ఆయన దశ దిన కర్మలకు 50కేజీల బియ్యం కుటుంబ సభ్యులకు అందించి తన సేవ ఖాతాలో వేసుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్ల కృష్ణ డివిజన్‌లోని చేసే సేవా కార్యక్రమాలకు ప్రజల మన్ననలు పొందుతున్నారు. సేవా కార్యక్రమాల్లో ఆయన వెంట కొండలు, ఉపేందర్, రాఘవ, ఇస్రీ వెంకన్న, సురేష్, అన్నమయ్య, గంగి నర్సకొండలు, వల్లపు ఉపేందర్, బత్తుల ఉపేందర్, బండి అన్నమయ్య,నాగరాజురెడ్డి తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల్ని అరికట్టాలి


రఘునాథపాలెం, ఆగష్టు 6 ప్రభాతవార్త :




గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన తండాల్లో, దళిత కాలనీలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి సీజనల్ వ్యాధులు అరికట్టాలని రఘునాథపాలెం మండలం రాంక్యతండా గ్రామానికి చెందిన పివైఎల్ జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్‌సింగ్ డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వర్షాకాలంలో పారిశుధ్యం లోపించడం వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు సోకి ప్రజలు అవస్థలు పడుతున్నారని వాపోయారు, దోమల విరుగుడుకి బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేపట్టి వీధులన్నీ శుభ్రపరచి గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజన్ వ్యాధుల నుంచి ప్రజలను రక్షించాలన్నారు. వైద్య శాఖ, పారిశుద్ధ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి పివోడబ్ల్యు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆవుల మంగతాయి ఎన్‌ఎస్ రాజేష్ జిల్లా అధ్యక్షురాలు గోకినేపల్లి లలిత జిల్లా నాయకులు ఝాన్సీ, శోభ, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంతటి కష్టార్జితమైన సాధించగల విజ్ఞతకు మారుపేరు ఆచార్య జయశంకర్

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్



భద్రాచలం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఉద్యమ దీప్తి, తెలంగాణ జాతిపిత, ఏదైనా కార్యం సాధించాలంటే కృషి, పట్టుదల, ధైర్యంతో ముందడుగు వేస్తే ఎంతటి కష్టార్జితమైన కార్యం అయిన చాలా సులభంగా సాధించుకోవచ్చునని, తెలంగాణ రాష్ట్ర సాధనలో యువకులకు స్ఫూర్తినిచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి ఉద్యమాన్ని నడిపిన స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయశంకర్ అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన ఆచార్య జయశంకర్ 90వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం మాట్లాడారు. జయశంకర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్) డేవిడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఆర్‌సీవో గురుకులం నాగార్జునరావు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీటీఆర్‌వోఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవో అశోక్, ఏడీ అగ్రికల్చర్ భాస్కరణ్, ఏపీవో పవర్ మునీర్‌పాషా, ఉద్యానవన అధికారి ఉదయ్‌కుమార్, కొండరెడ్ల అధికారి నరేష్, జేడీయం హరికృష్ణ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ప్రిన్సిపల్ సీ. హెచ్.కృష్ణవేణి, సీనియర్ అధ్యాపకులు డీ.సుధాకర్‌రెడ్డి, స్వరూప, లైబ్రేరియన్ గరుడాచలం, సీనియర్ అసిస్టెంట్ బీ.రత్నం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారని ఎన్ఎస్ఎస్ పీవో పి.ఆనంద్‌బాబు తెలిపారు.

# లారీలు రోడ్లపై నిలిపితే చర్యలు తప్పవు

## - మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 6 :



మణుగూరు మండలంలో ఎక్కడైనా సరే రోడ్లపై లారీలను నిలిపితే చర్యలు తప్పవని మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో లారీ ఓనర్స్ అసోసియేషన్, బీటీపీఎస్, సింగరేణి అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎస్పీ, బీటీపీఎస్ ప్రాంతాల్లో రోడ్లపై లారీలు నిలిపి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఎట్టిపరిస్థితులలో రోడ్లపై లారీలు నిలుపుదల చేయవద్దన్నారు. ఈ నెల 15కల్లా ప్రత్యేక యార్డుల్లో లారీలు నిలుపుదల చేయాలని, రోడ్లపై నిలిపితే కఠినచర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంకులను ప్రతిరోజు శుభ్రంగా ఉంచాలి

**శుభ్రపర్చిన నీటిని ప్రజలకు అందివ్వాలి**

**నీటి సంరక్షణపై సమీక్ష చేసిన మున్సిపల్ కమిషనర్**





**కార్పొరేషన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** నగరంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం త్రాగునీరు, వర్షపు నీటి సంరక్షణ మీద మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేషన్‌లో ఉన్నటువంటి అన్ని నీటి ట్యాంకులు శుభ్రంగా ఉన్నాయా లేవా వాటిని ఎలా శుభ్రపరుస్తున్నారు. వాటర్ ట్యాంక్ శుభ్రపరిచే సిబ్బంది ఇటువంటి సెఫ్టీ మెజర్మెంట్ సెఫ్టీ మేజర్స్ తీసుకొని ట్యాంకును శుభ్రపర్చుడానికి దిగాలని తెలిపారు. ఎక్కడెక్కడ ట్యాంకులు ఉన్నాయి ఏ ట్యాంక్ నుండి ఎంతెంత నీరు ఏ డివిజన్‌లోకి సరఫరా చేస్తున్నారు ఆ ట్యాంకుల్ని శుభ్రపరిచే విధానాన్ని శుభ్రపర్చిన నీటిని ట్యాంక్ నుంచి బయటకి తీసే విధానాన్ని శుభ్రపర్చేందుకు ఉపయోగించే బ్లీచింగ్ ఎంత మోతాదులో వాడుతున్నారు. క్లోరిన్ఎంత మోతాదులో ఉండాలి, ట్యాంక్ నిండిన తర్వాత ఆ నీటిని రోజు టెస్ట్ చేస్తున్నారా లేదా టెస్ట్ చేసిన తర్వాతే ప్రజలకి నీళ్ల వదులుతున్నారా అనే విషయాన్ని అధికారులని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎన్ని రోజులకు ఒకసారి ట్యాంకర్లను శుభ్రపరుస్తున్నారు అనేది వర్క్ ఇన్‌స్పెక్టర్ పంప్ ఆపరేటర్లను అడగడం జరిగింది. అంతే నీరు శుభ్రపర్చిన తర్వాత వాటిని టెస్ట్ చేసిన తర్వాతే ప్రజలకు వాడుకోవడానికి నీరు వదలాలని అన్నారు. ఎక్కడ కలుషితం కాకుండా చూడాలని ఎక్కడైనా పైపులు పగిలి నీరు కలుషితమైతే అట్టి ప్రదేశాన్ని సాధ్యమైనంత త్వరగా రిపేర్ చేసి తదనంతరం నీటిని విడుదల చేయాలని చెప్పడం జరిగింది. బైపాస్ రోడ్డు మీద ఉన్నటువంటి వాటర్ ట్యాంకుల్ని, ఎన్ఎస్‌పి గెస్ట్ హౌస్‌లోని వాటర్ ట్యాంక్‌ని దానవాయిగూడెంలోని ఫిల్టర్‌బెడ్‌ని కమీషనర్, ఇంజనీర్ సిబ్బందితో పాటు అసిస్టెంట్ కమిషనర్‌తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్, ఈఈ, డిఈ, వాటర్ సప్లయి సిబ్బంది, వర్క్ఇన్‌స్పెక్టర్లు పాల్గొనడం జరిగింది.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## ప్రజా గాయకుడు గద్దర్‌కు కళాకారుల ఘన నివాళి

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



నగరంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ప్రజా యుద్ధ నౌక ప్రజా గాయకులు మొదటి వర్ధంతి సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద తన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాగి వెంకన్న, పమ్మి రవి, బొమ్మెర ముత్యం,నకిరికంటి వెంకటేశ్వర్లు, మునగాల వెంకటరత్నం తదితర కళాకారులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



## షాద్‌నగర్ దళిత మహిళపై జరిగిన దాడి హేయమైన చర్య

**మాల మహానాడు నాయకులు గుంతేటి వీరభ్రదయ్య, లింగాల రవికుమార్**

**కార్పొరేషన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆధిపత్య కులాలకు సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగులు గాని రాజకీయ నాయకులు గానీ, దళితుల పైన పాసవిక దాడులు చేస్తున్నారని మాల మహానాడు నాయకులు గుంతేటి వీరభ్రదయ్య, లింగాల రవికుమార్ అన్నారు. షాదినగర్‌కు చెందిన ఒక దళిత మహిళ తన భర్త కుమారుడులపై దొంగతనం కేసు కుట్రపూరితంగా బనాయించి షాదినగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామ్‌రెడ్డి సిఐతో పాటు స్టేషన్ కానిస్టేబుల్‌తో సహా ఆ దళిత మహిళ ఇంటిపై అర్ధరాత్రి దాడి చేసి ఆరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో విచక్షణ రహితంగా శరీరంపై ఉండబడిన బట్టలను ఊడదీసి ఆ మహిళకు ఒక నెక్కర్ తోడిగి విపరీతంగా చిత్రహింసలు పెట్టి చావుదెబ్బలు కొట్టిన విషయం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపిందని ఖమ్మం జిల్లా మాల మహానాడు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సంఘటన షాదినగర్‌లోనే కాదు గతంలో ఖమ్మం జిల్లాలో కూడా అమర్లపూడి మరియమ్మపై ఇలాంటి భౌతిక దాడులు చేశారని ఆడమగ తారతమ్యం లేకుండా వరుస దాడులు చేస్తున్నారని దీనిని అరికట్టుటకు ప్రభుత్వం చొరవ చూపి రాజ్యాంగ బద్దంగా రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా పోలీసులపై దొంగ వైఖరి వీడనాడి పూర్తిస్థాయిలో వారిని సస్పెండ్ చేయాలని దళితులకు రక్షణ కల్పించాలని గుంతేటి వీరద్రం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాల మహానాడు స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరవి దయానంద్, జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు, నగర అధ్యక్షుడు తురక నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ తలారి రాధాకృష్ణ, మెట్టు వెంకటేశ్వర్లు, ఎర్ర గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియాను ఎదుర్కోవాలి

**వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**అడిషనల్ డిసిపి అడ్మిన్ ఏ.నరేష్‌కుమార్**



**కార్పొరేషన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రతి మనిషికి ఆరోగ్యపరంగా చిన్న చిన్న సమస్యలు వస్తూనే ఉంటాయని, వాటిని ఎదుర్కొని జీవితంలో ఎన్నో విజయాలను సాధించాలని, తలసేమియాను చిన్న సమస్యలా ఎదుర్కొని చిన్నారులు నిలబడాలని అడిషనల్ డిసిపి అడ్మిన్ ఏ.నరేష్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక రితిన్య ఆసుపత్రిలో తలసేమియా డేకేర్ సెంటర్‌లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు అడిషనల్ డిసిపి నరేష్‌కుమార్ మందులను అందజేసి మాట్లాడారు. ప్రతి 20రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకుంటూ ఉత్సాహంగా ఉన్న చిన్నారులను చూస్తుంటే వారికి తలసేమియా ఉన్నట్లు కనిపించడం లేదన్నారు. ఈ వ్యాదిని జయించేందుకు చిన్నారులు, ధైర్యంగా, సాధారణ మనిషిలా జీవించాలన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు బోన్‌న్యూరో చికిత్సం చేయించడం గొప్ప విషయమన్నారు. చిన్నారులందరూ బోన్ న్యూరో చికిత్స చేయించుకొని విజయవంతంగా తలసేమియా రహితంగా మారాలని ఆకాంక్షించారు. చిన్నారుల కోసం రక్తదానం చేస్తున్న దాతలను అభినందించారు. వేలాది రూపాయల విలువైన మందులను సంస్థ ఉచితంగా అందిస్తుందని వాటిని క్రమం తప్పకుండా వైద్యుల సూచనల మేరకు వినియోగించాలన్నారు. తలసేమియా వ్యాది నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వ్యాదిపై సమాజంలో అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణమూర్తి, సంస్థ బాధ్యులు పి.అనిత, పి.పావని, పి.ఉదయ్ భాస్కర్, పి.రవీచందర్, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతి

**కార్పొరేషన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించిన ప్రజా యుద్దనౌక గద్దర్ ప్రథమ వర్దంతి పురస్కరించుకొని ఖమ్మం పట్టణ మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ చేసిన సేవలు ఈ రాష్ట్రంలో అందరూ గుర్తించుకోవాలని ప్రతి తెలంగాణవాది స్మరించుకోవాలని ఆయన సేవలో ఎప్పటికి గుర్తించుకోవాలని కోరడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో ముందుండి ఎంతో మందికి ఆదర్శప్రాయుడిగా నిలుస్తూ గద్దర్ తన గలంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన గద్దర్‌కు ఇవే మా నివాళులని పేరం మల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాద్యక్షులు తలారి రాధాకృష్ణ, కుమ్మరి వీరబాబు, తప్పెట భాస్కర్, జర్నలిస్టు పాగ యోనా గద్దర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## ప్రజలకి ప్రభుత్వ పథకాలు అందజేయటంలో న్యాయసేవా సంస్థ కృషి చేస్తుంది

**ఖమ్మం లీగల్, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



అర్హులైన ప్రజలకి ప్రభుత్వం రూపొందించిన వివిధ పథకాలు అందజేయడంలో న్యాయసేవాసంస్థ సమన్వయకర్తగా వ్యవహరిస్తుందని అదనపు సీనియర్ సివిల్‌జడ్జి, న్యాయసేవా సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి ఎం.కల్పన అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ ఆదేశాల మేరకు న్యాయమూర్తి మంగళవారం మధ్యాహ్నం ఉదయ్‌నగర్‌లోని దివ్యాంగ కుటుంబాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జోగు భాగ్యమ్మ దుస్థితిని సమాచార మాద్యమాల ద్వారా తెలుసుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ ఆదేశించడంతో తాను అక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె దివ్యాంగ కుటుంబానికి వీల్ చైర్ అందజేశారు. ప్రభుత్వ పథకాలకు సంబందించి ఆ కుటుంబ అవసరాలను తెలుసుకున్న న్యాయమూర్తి వారి ద్వారా ఒక దరఖాస్తును స్వీకరించారు. తదుపరి ఆదేశాల నిమిత్తం దరఖాస్తును జిల్లా న్యాయమూర్తికి అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, జిల్లా సంక్షేమ అధికారి రామ్‌గోపాల్ రెడ్డిల సహకారంతో చక్రాల కుర్చీని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మామిడి హనుమంతరావు, మల్లెబోయిన వలరాజు, తొర్రికొండ శ్రీను, పారా లీగల్ వాలంటీర్లు కల్లేపల్లి జ్యోతి, బానోతు సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**ఖమ్మం,ఆగస్టు 6, ప్రభాతవార్త:**



ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు మంగళవారం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ సేవల ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరరావు, ఆస్పత్రి సూపరిటెండెంట్ ఎల్.కిరణ్ కుమార్, డిప్యూటి సూపరిటెండెంట్ బి.కిరణ్‌కుమార్, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 6 :*



మణుగూరు మండలంలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీసీఈవో చంద్రశేఖర్‌రావు, పీఏసీఎస్ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బీఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కత్తి రాము, వట్టం రాంబాబులు జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జయశంకర్‌సార్ సేవలను, ఉద్యమస్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమాలలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్, అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి, ఏడూళ్లబయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఏపీఎం అహ్మదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అన్నిఆరోగ్య కేంద్రాల్లో హెల్త్‌క్యాంపులు

**- డాక్టర్ శివకుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 6 :*



మణుగూరు పీహెచ్‌సీ పరిధిలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శివకుమార్ తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరు ఫిష్‌మార్కెట్ ఏరియాలో ఏర్పాటుచేసిన హెల్త్‌క్యాంపులో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. నీటి నిల్వలు లేకుండా, మురికి కాల్వలను శుభ్రం చేసుకోవాలని, లార్వాలు ఉన్న కంటైనర్లను తొలగించాలని సూచించారు. పీహెచ్‌సీ సిబ్బంది అనసూర్య, రాం ప్రసాద్, మనీష, రామలక్ష్మి, రవి, రమణ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి మెట్లు ఏర్పాటుచేయాలి

**- సింగరేణి జీఎంకు బీజేపీ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 6 :*



మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిలోగల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మెట్లు ఏర్పాటుచేయాలని కోరుతూ బీజేపీపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మతేజ, బీఎంఎస్ నాయకులు శివకుమార్, రవికుమార్, లోకేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులు కల్పించాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు టీబీజీకేఎస్ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 6 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో షరతులు లేకుండా ఫైరవీలకు తావివ్వకుండా ధరఖాస్తు చేసుకున్న ప్రతి అండర్‌గ్రౌండ్ జనరల్‌మజ్దూర్ కార్మికునికి సర్ఫేస్ పదోన్నతి కల్పించాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా ఎస్వోటూ జీఎం శ్యామ్‌సుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు, పవన్‌కుమార్, మస్తాన్, నాగేశ్వరరావు, ముఖేష్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కట్టుమల్లారం సమస్యలు పరిష్కరించాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు గ్రామస్తుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 6 :*



కట్టుమల్లారం గ్రామపంచాయతీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యం ప్రజాభవన్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు చంద్రయ్య పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 6 :*



మణుగూరు మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జడ్పీసీఈవో చంద్రశేఖర్‌రావు, స్పెషల్ ఆఫీసర్ మహ్మద్ అలీమ్‌లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*కరకగూడెం, ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని భట్టుపల్లి కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం దుస్తులు(యూనిఫాం) పంపిణీ చేసిన పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే విద్యవల్లనే సాధ్యం అన్నారు .పాఠశాలలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని,విద్యార్థుల సమస్యలపై తనను నేరుగా సంప్రదించాలన్నారు..ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు,కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మెజిస్ట్రేట్ సూరిరెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 6 :*



మణుగూరు అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు కోర్టు ఆవరణలో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మెజిస్ట్రేట్ సూరిరెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌వో ఉపేందర్, ఫారెస్ట్ సిబ్బంది, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భద్రయ్య

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 6 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మంగళవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి మణుగూరుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- ఎమ్మెల్యేను కలిసిన ఎఫ్‌ఆర్‌వో ఉపేందర్**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మంగళవారం మణుగూరు ఎఫ్‌ఆర్‌వోగా ఉపేందర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్రకాష్**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మంగళవారం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా సత్యప్రకాష్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్యజయశంకర్‌కు ఘననివాళులు అర్పించిన విశ్వబ్రాహ్మణులు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



తెలంగాణ జాతిపిత, ప్రత్యేక రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసి, తొలి, మలి దశ ఉద్యమాల్లో తన కీలక భూమిక పోషించిన మహనీ యుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ భద్రావలం పట్టణ విశ్వబ్రాహ్మణులు ఉద్ఘాటించారు. మంగళవారం జయశంకర్ 90వ వర్ధంతిని పురస్కరించిన స్థానిక ఇండస్ట్రియల్ ఏరియాలో గల అనుగోజు వుడ్‌వర్క్స్ నందు చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అధ్యక్షుడు అనుగోజు నాగభూషణం,కోశాధికారి ఆలేటి చారి, కార్యదర్శి హరినాథ్, కోశాధికారి టీ.వీ.చారి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నరసింహాచారి, కోశాధికారి విక్రమాచారి, కార్యదర్శి పెందోట సత్యనారాయణ, శ్రీవెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అప్పారి రాము, సలహాదారులు బొడ్డోజు శ్రీను, కమిటీ మెంబర్ అడికట్ల రాంబాబు, ఎస్కే షరీఫ్, దుర్గారావు పాల్గొన్నారు.

# మణుగూరులో మాయమైన గేదెలు... బాలికుంటలో బయటపడ్డాయి

- రూ.1.50 లక్షలు చేసే గేదెలు

**రూ.70 వేలకే కొనుగోలు చేసిన వైనం**

చంద్రుగొండ, ఆగస్టు 6 - ప్రభాతవార్త

రోజురోజుకు మూగజీవాలు ఎక్కడో ఓ చోట దొంగతనానికి గురవుతూనే ఉన్నాయి. తెల్ల పశువులు అయితే కబేళాలకు అమ్మేస్తున్నారు. అదే గేదెలు అయితే ఎక్కడపడితే ఎవరికీ పడితే వారికి దొంగ రహదారులు ఇనూనత అగ్గువకే అమ్మేస్తూ జల్సాల్ చేస్తున్న ముఠా గుట్టు రట్టుఅయింది. గత 12 రోజుల క్రితం మణుగూరులో మాయమైన మూడు గేదెలు మంగళవారం చంద్రుగొండ మండలం బాలికుంట గ్రామంలో బయటపడటంతో గ్రామంలో అలజడి మొదలైంది. గేదెల యజమాని ఇచ్చిన సమాచారం ప్రకారం మణుగూరుకు చెందిన గడిపుడి నాగేశ్వరరావు అనే రైతుకు చెందిన మూడే గేదెలు తన చేనులో మేత మేస్తున్న గేదెలు నాగేశ్వరరావుకు కనిపించకపోవడంతో చుట్టుపక్కల చేలు వాగులు గ్రామాల్లో వెతికిన ఫలితం లేకపోవడంతో తన గేదెల దొంగతనానికి గురైనట్లు నిర్ధారించుకున్న నాగేశ్వరరావు





గ్రామాలతో పాటు చుట్టుపకనకల మండలాలు వెతుకుతున్న క్రమంలో తనకు విశ్వసనీయ సమాచారంతో చంద్రుగొండ మండలం బాలికుంట గ్రామంలో ఉన్నట్లు తెలియడంతో నిర్ధారణ చేసుకునేందుకు ఓ వ్యక్తిని అక్కడికి పంపించగా గేదెలకు ఉన్న బ్యాగులు ఆధారంగా అవి తన గేదెలుగా గుర్తించి మంగళవారం నేరుగా గేదెలు ఉన్న ఇంటి వద్దకు వచ్చి ఆ వ్యక్తిని ఈ గేదెలు మావే నీకు ఎలా వచ్చాయని నిలదీయగా నేను మణుగూరుకు చెందిన వీరభద్రం, కొండలు అనే ఇద్దరు వ్యక్తులు గత పది రోజుల క్రితం చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో వాహనంలో తెచ్చి అమ్ముతుండగా మూడు గేదెలను 70 వేలకు అమ్మేశారు. ప్రస్తుతానికి వారికి రూ.50 వేలు మాత్రమే ఇచ్చానని, మరో రూ.20 వేలు ఇవ్వాల్సి ఉంది.



కావాలంటే వారి ఫోన్ నంబర్ ఇస్తా అంటూ ఇవ్వడంతో ఫోన్ నంబర్ ఆధారంగా ఇరువురు దొంగలను గుర్తించామంటూ గేదె యజమాని తెలిపారు. గేదెలను ఫోటోలు, వీడియో తీసుకొని మణుగూరులోనే కేసు పెట్టేందుకు వెళ్తున్నామని అన్నారు. ఇవేకాక గతంలో మరికొన్ని గేదెలు మాయమయ్యే అంటూ వారు చెప్పుకొస్తున్నారు. మణుగూరు, చంద్రుగొండ పోలీసులు తమదైన శైలిలో ఇన్వెస్టిగేషన్ మరికొన్ని గేదెలతో పాటు మరి కొంత మంది దొంగలు దొరికే అవకాశం ఉన్నట్లు గ్రామస్తులు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మూడాలా మూగజీవాలను దొంగిలిస్తున్న దొంగలను పట్టుకొని కటకటాల పాలు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

---





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఘనంగా జయశంకర్‌సార్ జయంతి



జూలూరుపాడు, ఆగస్టు 6 - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని జూలూరుపాడులో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించిన తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని చెప్పి మలిదశ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించి సిద్ధాంతకర్తగా నిలిచిన మహనీయుడికి మండల కాంగ్రెస్ పార్టీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుద్దుకూరు మధు, వేల్పుల నరసింహారావు, దారావత్ రాంబాబు, పోతురాజు నాగరాజు, దుద్దుకూరు సుమంత్, కంచర్ల హరీష్, మిర్యాల కిరణ్‌కుమార్, తోట శ్రీను, బోడ బాబులాల్, మాడుగుల నాగరాజు, లక్ష్మీనారాయణ, రాంబాబు, నరసింహారావు, మంద దేవేందర్, ఆరబోయిన శ్రీను, తోట నరేందర్, స్వామి, సుదర్శన్, గోపి, ముఖేష్‌లు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కాలు పట్టివేత



జూలూరుపాడు, ఆగస్టు 6 - ప్రభాతవార్త

జూలూరుపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాణా ప్రతాప్ తన సిబ్బందితో కలిసి బేతాళపాడు, కొమ్ముగూడెం గ్రామాల్లో గల కిరాణా షాపులలో విస్తృతంగా తనిఖీలు చేసి బేతాళపాడు గ్రామానికి చెందిన చలమల రమేష్, కొమ్ముగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ బాలు వద్ద నుంచి సుమారు రూ.8 వేలు విలువ చేసే అంబర్, పాన్ మసాలా, గుట్కా, టొబాకో ప్యాకెట్లను సీజ్ చేశారు. ఇరువురిని స్టేషన్‌కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేశారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, విస్తృతంగా తనిఖీలు చేస్తామని ఈసందర్భంగా ఎస్సై తెలిపారు.

## ఘనంగా ఇమ్రాన్ ప్రతాప్‌ఘురి జన్మదిన వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ జాతీయ మైనార్టీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్‌ఘురి జన్మదినం సందర్భంగా జన్మదిన వేడుకలను సారపాకలోని దారుల్‌ఉలూమ్ పాఠశాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మహిముద్‌ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు నోట్‌బుక్స్, పెన్స్, చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దారుల్‌ఉలూమ్ పాఠశాల గురువులు ఆఫీజ్‌నయీమ్, మైలానా సాధిక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి జయశంకర్‌సార్





కొత్తగూడెం క్రైం, ఆగస్టు 6 - ప్రభాతవార్త

తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జయశంకర్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రజల యాస, బాషా, సంస్కృతులు, జీవన విధానంపై పూర్తి అవగాహన ఉన్న జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాసి తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారని జయశంకర్ సార్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారని కొనియాడారు. తన జీవితాన్ని తెలంగాణ ప్రజలకే అంకితం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, కార్యాలయ ఏవో జయరాజు, టూటౌన్ సీఐ రమేష్, త్రీటౌన్ సీఐ శివప్రసాద్, ఎంటీవో సుధాకర్, ఆర్ఐ ఆపరేషన్స్ రవి, ఆర్ఐ హోంగార్డ్స్ నరసింహారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ప్రశంసాపత్రం



కొత్తగూడెం లీగల్, ఆగస్టు 6 - ప్రభాతవార్త

జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తిని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హైదరాబాద్ డాక్టర్ జితేందర్ హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మంగళవారం వారి సేవలను గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందించారు. రాష్ట్రంలో పలువురు పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు పోలీసు ఉన్నతాధికారులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు తోట మల్లేశ్వరరావు, ఎంఎస్ఆర్ రవిచంద్ర, రవి, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## కొత్వాలకు ఘన సన్మానం



పాల్వంచ టౌన్, ఆగస్టు 6 - ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా నియమితులైన ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావును కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండె వీరహన్మంతరావుతో పాటు పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించారు. మంగళవారం కొత్తగూడెం సొసైటీ ద్వారా రుణమాఫీ రైతులకు తిరిగి రుణాలు పంపిణీ సందర్భంగా అతిథిగా పాల్గొన్న కొత్వాలను శాలువ, పూలమాలలతో సత్కరించారు. డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు కొత్వాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా రాంబాబు, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కొండం వెంకన్న, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, బొందిల శేషగిరి పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పర్యటించిన రీజినల్ డైరెక్టర్ షాహిద్ మసూద్

పాల్వంచ టౌన్, ఆగస్టు 6 - ప్రభాతవార్త





స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఆఫీసులో ఉన్న రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్ వద్ద అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఉదయం 9 గంటలకు డీఆర్‌డీవో విద్యాచందన కరకవాగులో ఉన్న మున్సిపల్ ఫిల్టర్‌బెడ్‌ను పరిశీలించారు. ఫిల్టర్‌బెడ్‌తో పాటు వాటర్ క్లోరినేషన్ ప్రాసెస్ చూసి వాటర్ ప్యూరిటీ టెస్ట్ చేసి తగు సూచనలు చేశారు. అనంతరం వరంగల్ రీజియన్ రీజినల్ డైరెక్టర్ షాహిద్ మసూద్ పాల్వంచ మున్సిపాలిటీని సందర్శించారు. ఇందులో భాగంగా 300 చదరపు గజాలు కంటే ఎక్కువ స్థలంలో ఇల్లు నిర్మించుకున్న వారు తప్పక ఆర్‌డబ్ల్యూహెచ్ పిట్ కట్టుకోవాలని అన్నారు. అనంతరం ఫిల్టర్‌బెడ్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ధాకు నాయక్, డీఈ స్వరూపరాణి, మేనేజర్ ఎల్‌వీ సత్యనారాయణ, టీపీవో సత్యనారాయణ, ఎస్సై లక్ష్మణరావు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఫరీద్‌లు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు ప్రజాసేవలో మరింత రాణించాలి



*దమ్మపేట,ఆగస్టు ,6,ప్రభాతవార్త*

:ప్రజాసేవలో ప్రజాప్రతినిధులుగా అశ్వారావుపేట నియోజకవర్గంలో పలు ఉన్నత పదవులు పొంది పదవి విరమణ చేస్తున్న అర్యవైశ్యులు మరింతగా రాణించాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ అధ్యక్షుడు దారా యుగంధర్ అన్నారు. దమ్మపేట మండల,పట్టణ ఆర్యవైశ్య సంఘం తరపున 5 సం;రాలు ప్రజా ప్రతినిధులుగా భాధ్యతలు నిర్వర్తించి మంగళ వారం పదవి విరమణ చేస్తున్న ఆర్యవైశ్యులను మల్లారం రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దారా యుగంధర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్య వైశ్యులు వాసవి మాత దయవల్ల సహాయంచేసే స్థితిలో ఉన్నమని, రాజకియలలో మరింత రాణించి ప్రజాసేవ చేయలన్నారు. ప్రజాప్రతినిధులుగా భాధ్యతలు నిర్వర్తించి పదవి విరమణ చేస్తున్న జడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు,వైస్ ఎంపిపి దారా మల్లి ఖార్జునరావు,అశ్వారావుపేట ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి,వార్డు సభ్యులుగా పనిచేసిన దారా జ్యోతి లను ఈ సందర్బంగా దమ్మపేట ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

**ఐదేళ్ళు సంతృప్తిగా పనిచేశాం....**
**ఆత్మీయ సన్మాన సభలో వక్తలు...**

రాజకియలకతీతంగా ప్రజాసమస్యల పరిష్కరానికి ఐదేళ్ళ పదవి కాలంలో సంతృప్తిగా పనిచేశామని పలువులు ప్రజాప్రతినిధులు వారి వారి మనోభావలను తెలిపారు. ఈ సమావేశంలో మాట్లాడిన జడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు,వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావులు ఐదేళ్ళ పదవి కాలంలో ఆధికారులతో సమన్వయం చేసుకుంటు ప్రజాసమస్యలకు కృషి చేశామన్నారు. ప్రజాసేవచేసే భాగ్యం కలగటం మా పూర్వజన్మ సుకృతమన్నారు. దేవుడు మరో అవకాశం కల్పిస్తే తప్పకుండా ప్రజాసేవచేస్తామన్నారు. అనంతరం పదవి విరమణచేసిన ఆర్యవైశ్య లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ మండల అధ్యక్షులు పసుమర్తి రామభద్రరావు, పట్టణ అధ్యక్షులు దారా ప్రసాద్,కక్కిరాల శివ,దొడ్డ వినోద్,పసుమర్తి మురళి,వీరేశ్వరావు, దారా రమేష్,దారా శేఖర్,అత్తులూరి పాపారావు,దారా శ్రీను,తదితరులు పాల్గోన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది: ఎమ్మెల్యే



*వైరా, ఆగస్ట్06,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ కుడి కాల్వ లాకులు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో 30వేల ఎకరాలు వరి సాఉ చేసేందుకు సాగునీరు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సాగునీటిని రైతులు వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఉన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్ట్15 రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారథనయంలో వైరా నియోజకవర్గ కేంద్రంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫిపై సంబరాలు జరుపుకునేందుకు రాష్ట్రస్థాయిలో రైతు సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దాంతో పాటు వైరా రిజర్వాయర్‌కు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు అనుసంధానం చేసి నిరంతరం సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఆగస్ట్15న జరిగే రైతు సంబరాల్లో రైతులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, మచ్చా నర్సింహారావు, దాసరి దానేలు, మచ్చా బుజ్జి, కోసూరు శ్రీను, ఫణితి సైదులు, కట్ల నాగరాజు, దార్న రాజశేఖర్, నంద్రు నాగరాజు, మిట్టపల్లి నాగి, బోళ్ళ గంగారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పమ్మి అశోక్, బిడికె.రత్నం, వైరా మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంభంపాటి సత్యనారాయణ, అఖిలపక్షం నాయకులు కంకణాల అర్జున్‌రావు, మిట్టపల్లి రాఘవరావు, తోట నాగేశ్వరరావు, తుళ్లూరు కోటేశ్వరరావు, నియోజకవర్గ రైతులు అఖిలపక్ష రైతు సంఘం నాయకులు, రైతులు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మోగా రక్తదాన శిబిరం విజయవంతం

**అన్ని శాఖల అధికారులకు ప్రజలకు**
**పాత్రికేయుల అభినందనలు**



*ఆళ్ళపల్లి అగస్టు 06 ప్రభాతవార్త:*

మండలకేంద్రంలో సీనియర్ ప్రెస్‌క్లబ్ పాత్రికేయుల చేయుత స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం మంగ్లవారం విజయవంతంగా జరిగిందని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బిక్షం కార్యదర్శి శేఖర్ అన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు గర్బిణీ స్త్రీలకు ప్రమాదాలుకు గురైన వ్యక్తులకు రక్తహీనత ఉన్నవారికి రక్తం సరియైన సమయంలో అందక ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ముందస్తుగా ప్రాణాలను కాపాడెందుకు మా ప్రెస్‌క్లబ్ తరుపున రక్తదాన శిబిరం ఎర్పాటు చేయటం జరిగిందని అన్నారు. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా చేయుత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సాయి నేతృత్వంలో అన్ని మండలాల్లో రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తు దేశ రాష్ట్ర జిల్లా ప్రముఖుల చేత ప్రశంసలు అందుకోవడం అబినందనీయమని అన్నారు. ఆళ్లపల్లి మండలంలో సీనియర్ల ప్రెస్‌క్లబ్ వారితో స్వచ్చంద సంస్థ వారు రక్తదాన శిబిరం గురించి వివరించడంతో పాత్రికేయమిత్రులు యువకులకు అదికారులకు అన్ని శాఖల ఉధ్యోగులతో సంప్రదించి అగష్టు 6న రక్తదాన శిబిరం ఎర్పాటు చేయడం జరిగిందన్నారు.

అన్ని దానాలల్లో రక్తదానం చాలగొప్పదని చాటి మానవుని ప్రాణాలు కాపాడుతుందని గ్రహించి అనుకున్నదానికంటే రెట్టింపుగా మేము సైతం అంటూ యువకులు అధికారులు ఉధ్యోగులు ముందుకు వచ్చి 40 మంది రక్తదానం ఇచ్చి వారు మానవ దాతృత్వాన్ని చాటుకోవడం ఎంతో గర్వకారనమని ప్రెస్‌క్లబ్ కమిటి హర్షంవ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా ఆరోగ్యశాఖ పోలీస్‌శాఖ టీచర్లు వ్యాపారులు గ్రామీణ వైధ్యులు పారుశుధ్యకార్మికులు పాత్రికేయులు మేము సైతం అంటు రక్తదానంతో ఘణవిజయం సాదించారని వారికి అభినందనీయమని అన్నారు.

ఎస్ఐ రతీష్ వైధ్యదికారి రేవంత్ ఎంపిడీఓ దారవత్ శ్రీను తాశీల్దార్ శకుంతల డీటి అనూష ఎంపిఓ బత్తిన శ్రీనువాస్ వ్యాసారసున్తలు గౌరిశెట్టి శ్రీనువాసరావు మెడికల్ సాప్ సుబ్బరావు కోటేష్ సాయి రాము భార్గవ్ పకృతి ప్రేమికుడు పాషా గ్రామీణ వైధ్యుల అధ్యక్షుడు నయిమ్ గ్రామీణవైధ్యులు రామడుగు కనకాచారి కళ్యాణ్ ఖాలీద్ మాజి ఎంపిపి పాపరావు పాత్రికేయులు వెంకటేశ్వర్లు ప్రభాకర్ నవీన్, సత్యరాజు,సదా సతీష్,సద్గుణాచారి, ప్రవీన్ తదితరులు పాల్గోన్నార.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## లయన్స్ క్లబ్ బియ్యం వితరణ



*దమ్మపేట,ఏజెన్సీ,ఆగస్టు ,6,ప్రభాతవార్త ;*

మండల పరిధిలోని జమేదర్ బంజర గ్రామంలో గత కొద్ది రోజులక్రితం పిడుగుపాటుకు ఒకే కుటుంబని చెందిన ఇద్దరు గిరిజన బిడ్డలు మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట వారి అధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్య అతిధి విచ్చేసిన దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్‌రెడ్డి చేతుల మీదుగా 100 కేజీల బియ్యాన్ని వితరణగా అందించారు. ఈ సందర్బంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట అధ్యక్షులు అంకత ఉమ మహేశ్వరావు మాట్లాడుతూ పిడుగు పడి ఒకే కుటుంబంలోని అన్నదమ్ములిద్దరు మృతి చెందటం ఆ కుటుంభానికి తిరనిలోటని వారి భాధను మనం తీర్చలేమన్నారు. వారి కుటుంభానికి ఉడత భక్తిగా లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట అధ్వర్యంలో 100 కేజీల బియ్యం వితరణగా అందించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాసూరి వేణుగోపాలరావు,కోశాధికారి పసుమర్తి ముక్తేశ్వరావు,ప్రోగ్రాం కన్వీనర్ దారా యుగంధర్,వైస్ ఎంపిపి దారా మల్లి ఖార్జునరావు, కొనుసోతు రూప్‌సింగ్,పసుమర్తి వీరభద్రం,చామర్తి గోపిశాస్త్రి, గొంది మురళి,గోతం సత్యనారాయణ,బంజర మాజీ సర్పంచ్ సూరిబాబు గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## గంజాయి నివారణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు




*దమ్మపేట,ఏజెన్సీ,ఆగస్టు ,6,ప్రభాతవార్త ;*

నిషేధిత గంజాయి రవాణా,సెవించే వారిపై నిఘా కొసం జిల్లా హెడ్ క్వార్టర్స్ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. కంట్రోల్ రూమ్ ఏర్పాటు సందర్బంగా దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో గోడ పత్రికను ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి సిబ్బందితో కలిసి అవిష్కరించారు. ఈ సందర్బగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి రవాణా చేసే వారి వివరాలు,సేవించే వారి వివరాలు తెలిస్తే 8712682133,8712682135 ఈ పోన్ నంబర్లకు సమాచారం ఇవ్వలని ప్రజలను కొరారు. సమాచారం అందించిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచబడతయని అన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయానికి జూనియర్ అసిస్టెంట్‌గా మోహన్

*కారేపలి, ఆగస్టు 6, ప్రభాతవార్త :*

కారేపల్లిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ దేవదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్లు మూడు మోహన్ మంగళవారం నియమితులైయ్యారు. గతంలో మండల పరిధిఓలని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కోట మైసమ్మ ఆలయ జూనియర్ అసిస్టెంట్‌గా మూడు మోహన్ విధులు నిర్వహించారు.

ఇటీవల కాలంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ చేపట్టిన బదిలీలలో బాగంగా కారేపల్లిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్దానం జూనియర్ అసిస్టెంట్‌గా వచ్చారు. దీనికి సంబంధించిన నియామక ఉత్తర్వులను మేనేజర్ నల్లమోతు శేషయ్యకు అందజేసి విధులలో చేరారు.

## మున్సిపాలిటీలో డ్రైడే నిర్వహించిన కౌన్సిలర్ మాదినేని



వైరా, ఆగస్ట్06,ప్రభాతవార్త:
వైరా మున్సిపాలిటీలోని 5వ వార్డులో కౌన్సిలర్ మాదినేని సునీత పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి మంగళవారం డ్రైడే నిర్వహించారు. 5వ వార్డు వాటర్ ట్యాంకర్ దగ్గర ఉన్న చెత్తను తొలగించి అక్కడ ఉన్న వ్యర్థాలతో ఉన్న బావిలో దోమల నివారణకు కిమ్ పాయిజన్ మందును పిచికారి చేయించారు. ప్రతిఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించాలని సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ నర్సింహారావు, ఆర్పి నాగమణి, ఆశా వర్కర్ రేణుక, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రాంతి కళాశాలలో జయశంకర్ జయంతి



వైరా, ఆగస్ట్06,ప్రభాతవార్త:
స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాల్లో జయశంకర్ కీలకపాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన అనేక పుస్తకాలు వ్రాశారని, తన ఆస్తిని, జీవితాన్ని, తెలంగాణ కోసం అంకితం చేశారని, అధ్యాపకుడిగా, పరిశోధకుడిగా వృత్తి పట్ల నిబద్ధతను చిత్తశుద్ధితో ఎంతోమందికి దిశానిర్దేశం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సంయోగిత, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు పాల్గొన్నారు.

## గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

వైరా, ఆగస్ట్06,ప్రభాతవార్త:
గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వరనయంలో వైరా బ్రాహ్మణపల్లికి చెందిన నిరుపేదరాలు అయిన కేసా కోటేశ్వరి తల్లి మరణించగా దహనసంస్కారాలు కోసం సహాయం చేయమని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ డాక్టర్ హరిత ఆర్థిక సహాయంతో వైరా గ్రేట్ విజన్ క్లబ్ ద్వారా వారికి అందించారు.



## ఎమ్మెల్యేకు వినతిపత్రం

వైరా, ఆగస్ట్06,ప్రభాతవార్త:
రాష్ట్ర అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి పొట్టి శ్రీరాములు యూనివర్శిటీ పేరు మారుస్తారని తెలిపారని, పొట్టి శ్రీరాములు పేరు మారుస్తారని తెలిపారని, పొట్టి శ్రీరాములు పేరును మార్చవద్దని తెలియపరుస్తూ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య సంఘాల రాష్ట్ర కార్యదర్శి వైశ్యరత్న వెంపటి రంగారావు, వైశ్య

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



కారేపలి, ఆగస్టు 6, ప్రభాతవార్త :
కారేపల్లి మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల రేలకాయలపల్లి పాఠశాలల్లో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు లకావత్ రాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమానికి ప్రముఖ సిద్దాంతకర్తగా 1952 నుండి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన గొప్ప నాయకుడని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో వారి సేవలు ఆమోఘమని కొనియాడారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి

కారేపల్లి, ఆగస్టు 6,, ప్రభాతవార్త :



కారేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ జాతిపిత ప్రొపెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జయశంకర్ చేసిన ఏవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, ఎస్ఐ నర్సింహారావు, జార్జి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎంపీవోకి వినతి

కారేపల్లి, ఆగస్టు 6,, ప్రభాతవార్త :



తమ సమస్యలు పరిష్కరించానలి s మండల పరిషత్ కార్యాలయంలో మంగళ వారం ఎంపీవో పర్వీన్‌కు జీపీ కార్మికులు తెలంగాణ గ్రామ పంచా యితీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. పలు రకాల డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సిబ్బందిని, అందరినీ పిర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వమే కార్మికుల వేతనాలకు ప్రత్యేక గ్రాండ్ కేటాయించాలని, పీఆర్సీలో అర్హులను గుర్తించాలని కోరుతూ తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని అన్నారు. జీపీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 8న అత్యవసర సేవలైన విద్యుత్ మంచినీటి సరఫరా సపాయి బందు పేరుతో ఒక్కరోజు సమ్మె చేపడతామని, అప్పటికీ కూడా ప్రభుత్వం స్పందించకుంటే 48గంటల అమరణ నిరాహారాదీక్షలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి కే నరేంద్ర, మల్లీపర్సన్ వర్కర్లు ఎస్‌కె హుస్సెన్, కొమరయ్య, సుల్తానా, తిరపయ్య, గౌతమ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జేత్రాంతండాకు టీచర్ ఫోస్ట్ మంజూరి...

కారేపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త :
మండలం జైత్రంతండా ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయుల ఫోస్టులు కావాలని విద్యార్థులు తల్లిదండ్రులు గత నెల రోజుల నుంచి ఆందోళన చేస్తున్నారు. అయినా విద్యాశాఖాధికారులు స్పందించకపోవడంతో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రంను తండా వాసులు కలిసి ఉపాధ్యాయ పోస్టులు మంజూరు కొరకు కృషి చేయాలని కోరగా, స్పందించిన భూక్యా వీరబ్రదం మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి ఉపాధ్యాయ ఫోస్టు కావాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు 70మంది గిరిజన విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నారని, వారికి విద్య అందాలంటే ఉపాధ్యాయులు అవసరమని వివరించారు. స్పందించిన కలెక్టర్ వెంటనే డీఈవో, ఎంఈవోను పిలిచి జేత్రాం తండాకు ఉపాధ్యాయుని నియమించాలని ఆదేశించారు. వీరభద్రంలకు పలువురు అభినందనలు తెలిపారు. పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ప్రజావాణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కొణిజర్ల ,ఆగష్టు 5 ప్రభాతవార్త :
ప్రజలందరూ ప్రజావానీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దార్ తప్సిల్ హెస్సేన్ అన్నారు. సోమవారం ప్రజావాణీ కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రజలనుద్ధేశించి మాట్లాడారు. రాష్ట్రంలో జిల్లా కేంద్రాలకే కేవలం పరిమితమైన ప్రజావానీ కార్యక్రమాన్ని ప్రజలకు క్షేత్రస్థాయిలో అందించాలనే ఉద్దేశ్యంతో ఆయా మండల కేంద్రాలలో ప్రజావాణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రజలకు ఏవిధమైన సమస్యలున్నా ప్రతి సోమవారం సంబంధిత శాఖా కార్యాలయాలలో భాదితులు తమ ఫిర్యాదులను అందించవచ్చునన్నారు. నేడు జరిగిన ప్రజావాణీలో 14మంది భాదితులు ధరఖాస్తులు చేసుకొని, తమ సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడివో రాజేశ్వరి,ఎంఇవోమోదుగు శ్యాంసన్,వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల బ్యానర్ కలకలం

కొణిజర్ల ,ఆగష్టు 5 ప్రభాతవార్త :
మండల పరిదిలోని పెద్ద రాంపురం గ్రామ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో సోమవారం ఉదయం మావోయిస్టుల బ్యానర్ లు దర్శనమిచ్చాయి. ఈ ఘటన మండల ప్రజలలో భయాందోళనలతో ఒక్కసారిగా కలకలం రేపింది.జిల్లా వ్యాప్తంగా ఈ వార్త వ్యాపించడంతో పోలీసు యంత్రాంగంలోను, ప్రజలలోను, జిల్లా అధికారులలోనూ చర్చనీయాంశంగా మారింది. ఖమ్మం జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ మండలంలో మావోయిస్టు కదలికలు ఉన్నాయనే సంకేతాన్ని మావోయిస్టులు వదిలివెళ్ళారనే అంశాన్ని రుజువు చేసినట్లైంది. ఇదిలా ఉండగా ఈ నెల 15 న వైరా నియోజకవర్గ కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మొదటిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న సందర్భంలో ఈ మావోయిస్టు కదలికల భ్యానర్ అటు పోలీసులకు నిద్రపట్టకుండా చేసింది.మావోయిస్టులు వెలువరించిన బ్యానర్ సారాంశంలో పీడిత ప్రజల విముక్తి, వారి కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగం వృధాగా పోనివ్వమని, జూలై 28 నుండి ఆగష్టు 3 వతేదీ వరకు అమరుల సంస్మరణ వారోత్సవాలు జరపాలని కోరినట్లు ప్రచురించారు. అంతేగాక కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మావోలపై అమలుచేస్తున్న ఆపరేషన్ 'కగార్' ను వ్యతిరేకించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎం.ఎస్సార్ డివిజన్ కమిటీ పేరుతో బ్యానర్ విడుదల చేసినట్లు తెలుస్తుంది.ఈ విషయమై పోలీసు యంత్రాంగం అప్రమత్తమై మావోల కదలికలపై ఆరా తీస్తూ నిఘా విభాగాన్ని అప్రమత్తం చేసినట్లు సమాచారం. ఏది ఏమైనా మావో ల కదలికలు దట్టమైన అటవీ ప్రాంతాలలోనే కాకుండా సువిశాలమైన పట్టణ, మైధాన ప్రాంతాలలో కనిపించడం పట్ల భయాందోళనలో ప్రజలు, నిఘానేత్రంలో పోలీసులు ఉన్నట్లు మండలంలో చర్చలు జరుగుతున్నాయి.

## పొంగులేటిని కలవడానికి బయలుదేరిన యాదవ నేతలు

కారేపల్లి, ఆగష్టె 6, ప్రభాతవార్త :



రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలవడానికి మంగళవారం ఖమ్మం నుండి హైదరాబాద్ ఖమ్మం జిల్లా యాదవ పొలిటికల్ నేతలు బయలుదేరి వెళ్ళారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ.... యాదవులు జనాభాలో అధిక శాతం ఉన్న యాదవులకు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా సముచిత స్థానం కల్పించే విధంగా ప్రయత్నం చేయాలని చర్చించుకున్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల నేతలు ఇమ్మడి తిరుపతిరావు యాదవ్, బండారి మోహన్‌రావు యాదవ్, డేగల ఉపేందర్ యాదవ్, పచిపాల వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో 108 మి.మీటర్ల వర్షపాతం నమోదు

*- జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలోకి భారీగా చేరిన వరద నీరు*
*- వెంకట్రామ థియేటర్ వద్ద చెరువును తలపించిన రోడ్డు*
*- బిల్లుపాడు, వెంగన్నపేట గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం*





*తల్లాడ, ఆగస్టు 06, ప్రభాతవార్త*
తల్లాడ మండలంలో సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం 108 మి.మీటర్ల వర్షపాత నమోదు కాగా, తల్లాడ వెంకట్రామ థియేటర్, మల్లవరం రోడ్డులో నీరు నిలిచిపోవడంతో చెరువును తలపించగా బిల్లుపాడు నుండి వెంగన్నపేటకు వెళ్ళే బ్రిడ్జి వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఎందరినో ఉన్నత శిఖరాలకు చేర్చిన జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణం మొత్తం నీటితో కళకళలాడగా మంగళవారం ఉదయం పిల్లలు తరగతి గదులకు వెళ్ళాలంటే తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గతంలో కురిసిన వర్షానికి నీరు ఎస్సీ హాస్టల్ వెనుకభాగం నుండి వెళ్ళేది. కానీ



ప్రస్తుతం పాఠశాల ఆవరణ అధ్వాన్నస్థాయికి చేరుకుంది. పాఠశాల ఆవరణ లో భవనాలు విచ్చలవిడిగా నిర్మించడంతో ముందు చూపు లేక పోగా ఈ పరిస్థితి నెలకొందని విద్యార్థులు వాపోతున్నారు. భవనాలు నిర్మిం చారా.. కమీషన్లు వచ్చాయా... పని పూర్తి కాకపోయినా పనులు పూర్తయి నట్లు సర్టిఫికేట్లు ఇచ్చి చేతులు దులుపుకోవడంపై ఉన్న శ్రద్ధ పాఠశా లలో ఉన్న కనీస సౌకర్యాలు ఉన్నాయా.. లేవా.. అనే విషయా లను కూడా గమనించే పరిస్థితిలో నేటి పాలకులు లేకపోవడం శోచనీయం.

**ఎంపిఒ, కార్యదర్శి ప్రత్యామ్నాయ చర్యలు..**
వెంకట్రామ థియేటర్ రోడ్డు, తల్లాడ నుండి మల్లారం వెళ్ళే రోడ్డులోని కొన్ని గృహాల్లో వరద నీరు చేరడంతో ఎంపిఒ కొండపల్లి, కార్యదర్శి కృష్ణారావు సిబ్బందితో పాటు జేసిబి సహాయంతో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. వర్షం భారీగా కురవడంతో సాధారణ పౌరులు కూడా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇప్పటికైనా జిల్లా పరిషత్ పాఠశాలలో నీరు నిల్వ లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు సాధ్యమైనంత త్వరగా అధికారులు చొరవ చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు కోరుతున్నారు.

## మండల స్పెషలాఫీసర్‌గా రాజ నర్సయ్య బాధ్యతలు స్వీకరణ



*తల్లాడ, ఆగస్టు 06, ప్రభాతవార్త*
తల్లాడ మండల స్పెషలాఫీసర్‌గా రాజ నర్సయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ పదవీ కాలం ముగియడంతో మత్స్యశాఖ ఏడిగా విధులు నిర్వర్తిస్తున్న రాజ నర్సయ్యను తల్లాడ మండల స్పెషలాఫీసర్‌గా కలెక్టర్ నియమించారు. ఈ సందర్భంగా ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, సూపరెండెంట్ వాణిశ్రీ, సీనియర్ అసిస్టెంట్ మధుకర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు స్వాగతం పలికారు.

జయశంకర్ మాస్టార్‌కు నివాళులు..




ప్రొఫెసర్ జయశంకర్ మాస్టార్‌కు మండల పరిషత్ కార్యాలయంలో జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ మాస్టార్ తెలంగాణ కోసం చేసిన సేవలను కొనియాడారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం




*కల్లూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం మంగళవారం మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామ పంచాయితీలో ఘనంగా నిర్వహించారు. సెక్రటరీ జే. లక్ష్మణరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో స్పెషలాఫీసర్ ఎస్‌డి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రతి గృహానికి వెళ్ళి పరిసరాల పరిశుభ్రత, మురికి నీటిని తొలగించడం, బ్లీచింగ్ పౌడర్ చల్లుట తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో చోరీ



*కల్లూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త*
కల్లూరు పట్టణ పరిధిలోని చంద్రుపట్ల రోడ్‌లో నివాసముంటున్న కాటంనేని శ్రీనివాసరావు గృహంలో దొంగలు చోరికి పాల్పడ్డారు. దీంతో బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మంగళవారం ఎస్సై తమ సిబ్బందితో చోరీ జరిగిన గృహాన్ని పరిశీలించారు. ఈ చోరీలో బాధితుడి ఇంట్లోలోని బీరువా సెల్ఫ్‌లోగల రూ. 25,000 నగదు, బంగారం, చెవి దిద్దులు, వెండి పట్టీలు, సుమారు రూ. 60 వేలు విలువచేసే వెండి, బంగారం చోరికి గురైనట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొనగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వర్షపు నీటితో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు



*కల్లూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త*
కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, కల్లూరు, ముగ్గ వెంకటాపురం, యజ్ఞ నారాయణపురం, పేరువంచ తదితర గ్రామాలలో ఉన్న పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో వర్షపు నీరు వరద నీరు చేరడంతో విధులకు ఆటంకం కలిగింది. మండల పరిధిలోని పలు గ్రామాలలో రహదారులకు డ్రైనేజీలు లేకపోవడం వలన వర్షపు నీరు రోడ్లపైనే ప్రవహిస్తున్నాయి. దీంతో అంగన్‌వాడీ ప్రభుత్వ పాఠశాలలో విధులకు ఆటంకం కలిగింది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడ్డారు.

## దిరిశాల శ్రీకాంత్ స్థూపానికి నివాళులు

*తల్లాడ, ఆగస్టు 06, ప్రభాతవార్త*



వంందల వరిధి లోని అన్నారుగూడెం గ్రామంలో దివంగత యువజన నాయ కులు దిరిశాల శ్రీకాంత్ 30వ వర్ధంతి సందర్భంగా స్థూపానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అప్పట్లో దివంగత దిరిశాల భద్రయ్య, శ్రీకాంత్ కృషిచేశారని గుర్తు చేశారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## కొనసాగుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం



*పెనుబల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త*
రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం మండల పరిధిలోని అనేక గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో గ్రామస్థుల భాగస్వామ్యంతో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. రెండో రోజు గ్రామంలోని ఓవర్‌హెడ్ ట్యాంకుల వద్ద, పాఠశాలల్లో చెత్తా చెదారాలను తొలగించారు. మురికి నీరు నిల్వ ఉండే గుంటలను గుర్తించి తొలగించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అడవిమల్లెలలో జరిగిన కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మహేష్ పర్యవేక్షణలో స్వచ్ఛదనం - పచ్చదనం పనులు జరిగాయి. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, గ్రామస్థులు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్పెషలాఫీసర్‌గా శ్రీనివాసులు

*పెనుబల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త*



పెనుబల్లి మండల స్పెషలాఫీసర్‌గా జిల్లా కేంద్రంలోని సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ ఏడీగా పనిచేస్తున్న డి. శ్రీనివాసులును జిల్లా యంత్రాంగం నియమించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు స్పెషలాఫీసర్ బాధ్యతలను మంగళవారం స్వీకరించారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



*పెనుబల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త*
తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నందు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ అన్నపూర్ణ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం కోసం తెలంగాణ ప్రజల ఆకాంక్షలు తీరేందుకు జీవిత చరమాంకం వరకు తెలంగాణ కోసం పోరాడిన ఏకైక వ్యక్తి జయశంకర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది నరసింహారావు, ఐకెపి ఏపిఎం పుల్లారావు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.


## ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన పేద విద్యార్థి

*కల్లూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త*



కల్లూరులో ఏకలవ్య కాలనీకు చెందిన బాలసాని రామారావు, వెంకట రమణ దంపతుల కుమారుడు బాలసాని జయసూర్య ట్రిబుల్ ఐటిలో సీటు సాధించాడు. ఉన్నత స్థాయి విద్యకు ఎంపిక కావడం పట్ల ఏకలవ్య కాలనీకి చెందిన కుటుంబాలు, కల్లూరు పట్టణ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

## మరమ్మత్తులకు నోచుకోని ముదిగొండ ప్రధాన సెంటర్...



ముదిగొండ ఆగస్టు 6, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన ముదిగొండ అంబేద్కర్ ప్రధాన సెంటర్లలో కొన్ని నెలలుగా ప్రమాదకరంగా ఉన్న గుంతలను కనీసం తాత్కాలిక మరమ్మత్తులతోనైనా పూడ్చే నాధుడే కరువయ్యాడు.కోదాడ, ఖమ్మం వెళ్లె ప్రయాణికులతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం వారి పనుల కోసం ముదిగొండ మీదుగా వేలమంది ప్రయాణికులు ప్రయాణం చేస్తూ ఉంటారు. ముదిగొండ అంబేద్కర్ ప్రధాన సెంటర్ లోనే కాకుండా వెంకటగిరి క్రాస్ రోడ్డు వరకు ఉన్న గుంతల వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా, రాత్రి వేళల్లో ఈ గుంతల వల్ల ద్విచక్రా వాహనదారులు పలుమార్లు కిందపడిన సందర్భాలు కూడా అనేకమే. ముదిగొండలో పారిశ్రామిక ప్రాంతం కలిగి ఉండటం పెద్ద పెద్ద గ్రానైట్ రాళ్లతో అధిక లోడులతో లారీలు తిరగటం. నూతన జాతీయ రహదారి కోసం పెద్ద పెద్ద టిప్పర్లు మట్టి, కంకరలతో అధికంగా తిరగడంతో త్వరగా రోడ్లు ద్వంసం అవుతున్నాయి. ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేసి రోడ్లను మరమ్మత్తు చేపిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. స్థానిక అధికారులు గుంతలపై తాత్కాలిక మరమ్మత్తులైన చేస్తే చాలని అధికారులపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే గుంతలు పూడ్చి ప్రయాణికులను ప్రమాదాల నుంచి కాపాడిలని కోరుతున్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



ముదిగొండ ఆగస్టు 6, ప్రభాతవార్త :

కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గోకినపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ని మొక్క నాగేశ్వరరావు అద్యక్షతన సభ జరిగినది .గాలి అంజయ్య మాట్లాడుతూ సంఘ స్థాపకులైనటువంటి ఎస్ ఆర్ దాట్ల ,బొంబగాని ధర్మభిక్షం, బైరు మల్లయ్య, దేశిని చిన్నయ్య మల్లయ్య, తొట్ల మైసూరు, బొలగాని పుల్లయ్య, బోడపట్ల కృష్ణయ్య అమరవీరులను స్మరించుకొంటూ కల్లుగీత వృత్తిపై పోరాడుతున్న సంఘం కల్లుగీత కార్మిక సంఘమేనన్నారు. ప్రమాదాలకు తక్షణ సహాయంగా 15000 రూపాయలు. మరణించిన వారికి 25 వేల రూపాయలు సాధించుకున్నామన్నారు. తాడిచెట్టుపై నుండి పడి మరణించిన వారికి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని లేనియెడల ఆ కుటుంబానికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మరికంటి శ్రీనివాసరావు గడ్డం చందర్రావు, గుణగంటి వెంకన్న , గుణగంటి శంకరయ్య, గోనెగంటి రాంబాబు, మొక్క మహేష్, బత్తిని నరసింహారావు, కొనగంటి బుచ్చిరాములు, గుణగంటి కృష్ణయ్య, దాసు వీరబాబు, దాసు ఉప్పలి, గుణగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ అనిపించుకుంటున్న భగవాన్

కామేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:



జోగ్గూడెం సర్పంచ్ జర్పల భగవాన్ శభాష్ అనిపించుకుంటున్నారు. .సర్పంచ్‌గాభగవాన్ ఐదు సంవత్స రాలు బాధ్యతయుతంగా సమర్ధవంతంగా పని చేశారు. పంచాయితీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి మౌళిక సదుపా యాల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేశారు.ప్రజల చేత శభాష్ అనిపించుకున్నారు.సర్పంచ్ పదవీ కాలం ముగియడంతో వ్యవసాయ రంగం,కూరగాల వ్యాపారంలో రాణిస్తున్నారు.కూరగాయలుసాగు చేస్తూ వాటిని విక్రయించే పనిలో నిమగ్నం అయ్యారు.ఏదీ ఎమైనా పదవి విరమణ అనంతరం కూరగాయాల వ్యాపారంలో మాజీ సర్పంచ్ భగవాన్ రాణిస్తూ అందరిచేత శభాష్ అనిపించకుంటున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

## ఘనంగా సుష్మాస్వరాజ్‌కు నివాళులు



నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసిన మహనీయురాలు సుష్మాస్వరాజ్ అని నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ వెల్లడించారు. మాజీ కేంద్ర మంత్రి, బిజేపి జాతీయ నాయకురాలు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు సహకరించిన స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రివర్యులు సుష్మాస్వరాజ్ వర్ధంతి వేడుకలు మంగళవారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సుష్మాస్వరాజ్ చిత్రపటంకు పాగర్తి సుధాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళలు అర్పించారు. తెలంగాణ అమరవీరులు అందరికి ఆయన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల బిజేపి నాయకులు బాజా రామకృష్ణ, సూరేపల్లి ప్రసాదు, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

## కనీస పెన్షన్ రూ.9వేలు చెల్లించాలి

నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:



పెన్షన్‌దారులకు ప్రభుత్వం కనీస పెన్షన్ రూ.9వేలు చెల్లించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు ఏటుకూరి రామారావు డిమాండ్ చేసారు. పెన్షనర్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 6,7,8వ తేదీలలో డిల్లీ లోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా ఆంధోళన చేపట్టినట్లు మంగళవారం ఆయన స్దానిక విలేకరులకు చెప్పారు. ఈ సందర్బంగా ఏటుకూరి రామారావు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల భారంతో ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న వెయ్యి రూపాయల పెన్షన్ ఏమాత్రం సరిపోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. అలాగే, పెన్షన్‌దారులకు ప్రభుత్వం ఉచిత వైద్యం అందించాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిఆర్సీ ద్వారా ఈపిఎస్ పెంపుదల చేయాలని, పెన్షన్ నిర్ధారణకు వేతన సీలింగ్ ఎత్తివేసి చివరి వేతనంలో సగంగా నిర్ధారించాలని ఆయన చెప్పారు. పెన్షన్ ఫండ్‌ను షేర్ మార్కెట్‌లో పెట్టడాన్ని నిలుపుదల చేయాలని తదితర డిమాండ్‌లతో ఈ ధర్నా ఆంధోళన చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా నుంచి 30మంది ప్రతినిధులు, తెలంగాణ రాష్ట్రం నుంచి 150మంది ప్రతినిధులు పాల్గొన్నారని ఆయన చెప్పారు. ఈ ఆంధోళనా కార్యక్రమంకు ఖమ్మం జిల్లా ప్రతినిధి బృందంకు ఎస్.నాగేశ్వరరావు, నర్సింహరావు, గణపతి, భాస్కరరెడ్డి, కృష్ణయ్య నాయకత్వం వహించారు.

## క్షేత్రస్థాయిలో మెళకువలపై అన్నదాతలకు అవగాహన

కామేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:

కామేపల్లి మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి రైతులు,వ్యవసాయ కూలీలతో కలిసి మంగళవారం వరి నాట్లు వేశారు.మండల పరిధిలోని జాస్తిపల్లి,కామేపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో వరి నాట్ల ప్రక్రియను పరిశీలించారు.వరినాట్లు వేసి నాట్లు విధానంలో పాటించాల్సి న మెళకువలపై రైతులకు అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి స్వయంగా పొలంలో నాట్లు వేసి మెళకువలపై అవగాహన కల్పించడంతో ఇటు రైతులు అటు వ్యవసాయ కూలీలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా ఏవో రైతులకు పలు సూచనలు చేశారు.నారు తీసేటప్పుడు లేత ఆకుపచ్చ రంగులో ఉన్న నాలుగు నుంచి ఆరు ఆకుల ఉన్న నారును నాటుకు ఉపయోగించాలని కోరారు.వానా కాలం చదరపు మీటర్లకు 33 కుదుళ్లు ఉండే విధంగా నారు పెట్టుకోవాలని కోరారు.నాటిన తరువాత ప్రతి రెండు మీటర్లకు 20సెంటీమీటర్ల చొప్పునకాలిబాటలు తీయడం వలన పైరుకు గాలి వెలుతురు బాగా సోకి చీడపీడల ఉధృతి కొంత వరకు అదుపులో ఉంచుకోవచ్చు అన్నారు.నారు కొసలు తుంచి నాటు పెట్టుకోవడంవలన ఎమైనా పురుగు సంబంధించిన గుడ్లు ఉన్నట్లయితే నశించిపోతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు చల్ల నరసింహారావు,దేవెండ్ల ఉమ,సులోచన తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఎస్సై సంతోష్‌కు సన్మానం చేసిన ఆర్యవైశ్యులు

నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:



నేలకొండపల్లి పోలీసు స్టేషన్ నందు నూతన ఎస్సైగా బాధ్యతలను చేపట్టిన పి.సంతోష్‌కు స్దానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మండల కాంగ్రేస్ పార్టీ నాయకుడు రేగూరి హనుమమంతరావు, నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్‌లు మంగళవారం మర్యాద పూర్వకంగా కల్సి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో మండల ఆర్యవైశ్య సంఘం, కిరాణ వర్తక సంఘం తరుపున తమ వంతు సహకారం ఎల్లవేళ్ళలా అందిస్తామని వారు తెలిపారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం



నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:

తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహజ్ఞాని, ఆరు దశాబ్దాల తెలంగణా ఉద్యమ చుక్కాని, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయమని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ బండి వెంకటేశ్వరరెడ్డి ఘనంగా కొనియాడారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఐక్యూఏసి ఆధ్వర్యంలో తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కొత్తపల్లి జయశంకర్ చి త్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం కృషి చేయండి

నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లా లోని వివిద ప్రధాన సమస్యలతో పాటు, ముస్లీమ్ మైనార్టీ వర్గాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బిజేపి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీపుద్దీన్ డిమాండ్ చేసారు. మంగళవారం హైదరాబాద్ లోని బిజేపి పార్టీ రాష్ట్ర కార్యాలయం నందు రాష్ట్ర బిజేపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని ఆయన ప్రత్యేకంగా కల్సి వినతిపత్రంను అందచేసారు. అన్ని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కేంద్ర మంత్రి

జి.కిషన్‌రెడ్డి హమీా ఇచ్చారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజేపి మైనార్టీ విభాగం నాయకులు పాల్గొన్నారు.

## సౌందర్య లహరి పారాయణ

నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:



నేలకొండపల్లి గ్రామం లోని శ్రీవైద్యనాధ స్వామి దేవాలయం నందు శ్రావణ మంగళవారంను పురస్కరించుకుని మహిళా భక్తులు సౌందర్య లహరి స్తోత్రంను అత్యంత, భక్తి శ్రద్ధలతో పారాయణం చేసారు. అలాగే, బిల్వాష్టకం, లింగాష్టకంలు చేసారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవైద్యనాధ స్వామి దేవాలయం అర్చకులు పురాణం దివాకరశర్మ తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా జాతీయ రహదారుల నిర్మాణాలు పూర్తి చేయాలి

## ఉన్నతస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల



**ఖమ్మం, ఆగస్టు 6, ప్రభాతవార్త:**
వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దాసరి హరిచందన, ప్రత్యేక కార్యదర్శి, రోడ్లు భవనాల శాఖతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణాల మంజూరు, ప్రగతిపై సమీక్షించారు. హైద్రాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ఖమ్మం నుండి సూర్యపేట ఎంట్రీ వద్ద ప్లై ఓవర్ నిర్మాణ పనులు సత్వరమే ప్రారంభించాలని, ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు ప్రగతి, ఖమ్మం దేవరపల్లి దంసలాపురం వద్ద ఎగ్జిట్/ ఎంట్రీ పాయింట్ల కోసం అయ్యే భూసేకరణ ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని దానికి అనుగుణంగా ఎన్‌హెచ్‌ఏఐకి లేఖ రాయాలని, తదనుగుణంగా వెంటనే పనులు ప్రారంభమయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ధంసలాపురం ఎగ్జిట్, ఎంట్రీ పాయింట్‌ల నుండి గ్రీన్‌ఫీల్డ్ హైవే వెంబడి నూతన కలెక్టరేట్ వరకు సర్వీస్ రోడ్డులను కూడా పూర్తి చేసినట్లయితే ఖమ్మంలో ట్రాఫిక్ నియంత్రణకు మరింత సహకరిస్తుందని తెలిపారు. కావున సర్వీస్ రోడ్డులను సత్వరమే మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఖమ్మం కురవి రోడ్డు, ఖమ్మం కోదాడ రోడ్డు పురోగతిపై సమీక్ష చేశారు. నెహ్రూనగర్ నుండి కొత్తగూడెం జాతీయ రహదారి టెండర్ల దశలో ఉందని, టెండర్ పూర్తికాగానే వాటి నిర్మాణ పనులు మొదలు పెడ్తామని దాసరి హరిచందన తెలియజేశారు. చిల్లకల్లు క్రాస్‌రోడ్డు నుండి బోనకల్లు వైరా తల్లాడ నుండి కొత్తగూడెం వరకు జాతీయ రహదారి మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని త్వరలోనే మంజూరు అవుతుందని మంత్రి తుమ్మల తెలియజేశారు.

# దేశంలో మోడీది బ్లాక్‌మెయిల్ రాజకీయం



- కమ్యూనిస్టు కార్యాలయాలు పోరాట కేంద్రాలుగా ఉండాలి
- ప్రతిపక్షాలను ప్రజలను గౌరవించని వారు ఇళ్లకే పరిమితమయ్యారు
- రౌడీయిజం, అవినీతి, అహంభావం పెరిగితే పతనం తప్పదు
- దేశానికి కమ్యూనిస్టు అవసరానఇర్న అంతా గుర్తిస్తున్నారు
- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ




**చుంచుపల్లి, ఆగస్టు 6 – ప్రభాతవార్త:**
కమ్యూనిస్టు కార్యాలయాలు పోరాట కేంద్రాలుగా విలసిల్లాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ అన్నారు. చుంచుపల్లి మండల సీపీఐ కార్యాలయాన్ని (రజబ్ ఆలీ భవన్)ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సీపీఐ జెండాను ఎగురవేశారు. ఇందులో భాగంగా రజబ్ ఆలీ భవన్ కార్యదర్శి కార్యాలయాన్ని సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, చంద్ర సత్యం సమావేశ మందిరాన్ని ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ... రజబ్ ఆలీ కాలం నాటి రాజకీయాలకు, ప్రస్తుత రాజకీయాలకు ఎంతో వ్యత్యాసం ఉందని, పవిత్రమైన రాజకీయాలు నేడు అపహాస్యం పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మోడీ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తెరలేపారని అన్నారు. బెదిరింపులకు పాలనపడుతూ పాలన సాగిస్తున్నారన్నారు. మొన్న ముగిసిన పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు వస్తాయని ప్రగల్బాలు పలికిన బీజేపీకి కేవలం 240 సీట్లే వచ్చాయని, ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సంఖ్యాబలం లేకున్నప్పటికీ ఏపీలో తెలంగుదేశం పార్టీ చంద్రబాబుతో, బీహార్‌లో సమాజ్‌వాద్ పార్టీ నితీష్‌కుమార్‌తో జతకట్టి ప్రభుత్వాన్ని ఏరాపటు చేసుకున్నారని, దేశ చరిత్రలో నరేంద్రమోడీ అతి తక్కువ ఓట్లతో గెలిచిన రెండో ప్రధానిగా చరిత్ర పుటల్లోకి ఎక్కారని యద్దేవా చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వారికేఅనుకూఆలంగా ఉందని, అంబాని, అదానీలకు కావాల్సి న రీతిలో పద్దును తీర్చి దిదానదరని, సంపన్న వర్గాల వ్యాపారవేత్తలకు జీఎస్టీ 33 శాతం నుంచి 22 శాతానికి పెంచారని మండిపడ్డారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... సుమారు 40 ఏళ్ల పాటు ఈ ప్రాంతం కమ్యూనిస్టుల కంచుకోటని, తాను కొత్తగూడెం వచ్చిన తొలినాళ్ల నుంచి ఇప్పటి వరకు ఈ ప్రాంత ప్రజలు కమ్యూనిస్టు పార్టీని అండదండగా ఉన్నారని అన్నారు. ఎన్నో పోరాటాలు, నిర్బంధాలు, జైళ్ల అణిచివేతలను తట్టుకొని నిలబడ్డామని, మొదట్లో కార్యాలయాన్ని రేకుల షెడ్‌లో ఏర్పాటు చేసుకొని, ఇప్పుడు సరికొత్త హంగులతో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతీ అభివృద్ధిలో సీపీఐ కృషి ఉందని, ఇప్పుడు మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందని, కనీవినీ ఎరుగని రీతిలో శాశ్వత అభివృద్ధికి బాటలు వేసుకుందామని, అందుకు అడుగులు కూడా పడ్డాయని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడే పార్టీల మనుగడ శాశ్వతమని, తమకు పదవుల కంటే ప్రజా శ్రేయస్సు ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, పోటు ప్రసాద్, వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్‌కుమార్, మాధవరావు, కల్లూరి వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, నరాటి ప్రసాద్

# మణుగూరు స్పెషల్ ఆఫీసర్‌గా మహ్మద్ అలీమ్

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 6 :**
మణుగూరు మండల ప్రజాపరిషత్ స్పెషల్ ఆఫీసర్‌గా జిల్లా మార్కెటింగ్ అధికారి(డీఎంవో) మహ్మద్ అలీమ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వరరావులు ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో చంద్రశేఖర్‌రావు, కార్యాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# దళిత బంధు యూనిట్ల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలి

## దళిత బంధు ప్రత్యేక అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

**ఖమ్మం, ఆగస్టు 6, ప్రభాతవార్త:**



చింతకాని మండలంలో మంజూరైన దళితబంధు పథక యూనిట్ల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందరింలో చింతకాని మండల గ్రామ దళిత బందు ప్రత్యేక అధికారులతో దళితబంధు యూనిట్ల పరిశీలనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతకాని మండలంలో స్యాచురేషన్ మోడ్‌లో దళితబంధు పథకాన్ని అమలు చేశారన్నారు. మండలంలోని 25 గ్రామాల్లో 3462 మంది లబ్దిదారులను గుర్తించగా, 1888 మంది లబ్దిదారులకు దళితబంధు సంపూర్ణ లబ్దిని అందించగా మిగతా 1574 మంది లబ్దిదారులకు మొదటి ధపా యూనిట్ల మొత్తం మంజూరు చేయడం జరిగిందన్నారు. దళితబంధు గ్రామ ప్రత్యేక అధికారులు మొదటి యూనిట్ మొత్తం మంజూరు చేసిన లబ్దిదారులకు సంబంధించి యూనిట్లు, వారి స్థితిగతుల గురించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. యూనిట్లు గ్రౌండింగ్ అయి, సక్సెస్‌గా రన్ అవుతూ, రెండో విడత మంజూరుకు ఎదురు చూస్తున్నవి లేదా మరో కొత్త యూనిట్ మంజూరు ఆవశ్యకత ఉన్నది విచారణ చేయాలన్నారు. రెండో దశలో యూనిట్లు మంజూరై కొంతకాలం నడిచి ఫెయిల్ అయినవి గుర్తించి అట్టి యూనిట్ల విషయమై డిఆర్డీఏ ఏపీఎంల సహకారంతో విచారించి అనుభవం లేక ఫెయిల్ అయింది. కారణాలు తెలుసుకొని రిహాబులిటేషన్‌కు చర్యలు తీసుకోవాలని అన్నారు. మూడో దశలో వారి మళ్లిన యూనిట్లు గుర్తించి ప్రస్తుతం ఫిజికల్‌గా లబ్దిదారుల వద్ద లేని వాటిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. క్షేత్రస్థాయి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, సమగ్ర నివేదికను సమర్పించాలని కలెక్టర్ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట, ఎస్సీ కార్పొరేషన్ సహాయ ఎగ్జిక్యూటివ్ సంచాలకులు నవీన్‌బాబు, దళితబంధు చింతకాని మండల గ్రామ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌సార్ స్ఫూర్తి ఆదర్శనీయం

## - మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 6 :**



తెలంగాణ రాష్ట్రసాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్‌సార్ తొలిదశ ఉద్యమం నుంచి మలిదశ పోరాటం వరకు చేసిన ఉద్యమస్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సమాజంలోని ప్రతిఒక్కరి గుండెల్లో గౌరవప్రదమైన శాశ్వతస్థానాన్ని సుస్థిరం చేసుకున్న మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్‌సార్ అని కొనియాడారు. తొలుత జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యామ్‌సుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్చేజ్) శ్రీనివాసమూర్తి, సర్వే ఆఫీజర్ శైలేందర్, సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, డీవైపీఎం రమేష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, రాంబాబు, జాన్‌వెస్లీ, ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ రాజశేఖర్ పాల్గొన్నారు.

## అలుపెరగని పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణమాదిగ అలుపెరగని పోరాటంతో ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అంగీకరించిందని ఎమ్మార్పీఎస్ నాయకుడు కొప్పుల తిరుపతి అన్నారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలో విజయోత్సవ ర్యాలీని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల తిరుపతి మాట్లాడుతూ .. ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు, కష్టనష్టాలు, జైలు జీవితాలు, అవమానాలు, ప్రాణత్యాగాలు చేశారని, అందుకు ప్రతిఫలంగా ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని, అందుకు కృషి చేసిన మందకృష్ణ మాదిగకు దుమ్ముగూడెం మండల ఎమ్మార్పీఎస్ తరుపున కృతజ్ఞతలతను ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కొప్పుల మల్లార్లు, కంచర్ల కమలాకర్, చలిగంజి సాయి, జంగటి రాము, గంగపురి ఈశ్వర్, జిలకర్ర గంగరాజు, ఈటె వీరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శోభాయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు

బచ్చన్నపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త :

ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటిచెప్పిన మహోన్నత ఉద్యమ శిఖరం, తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమస్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారికి బచ్చన్నపేట చౌరస్తాలోని జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఉద్యమస్ఫూర్తిగా పనిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా, మండల గ్రామశాఖ నాయకులు, మండల సోషల్‌మీడియా నాయకులు పాల్గొన్నారు.



## పురుగుమందు సేవించి యువకుడు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన ఏనిక విజయ్ (29) అనే యువకుడు పురుగుమందు సేవించి మంగళవారం మృతిచెందాడు. మృతుడు తండ్రి జగపతిరావు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో చేసిన ఫిర్యాదులోని వివరాలు ఇలా ఉన్నాయి ... మృతుడు విజయ్ తన భార్య, ఇద్దరి పిల్లలతో కలిసి ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవిస్తుండేవాడు. గత కొంతకాలంగా భార్యభర్తలు మధ్య మనస్పర్థలు పెరిగి వివాదాలు చోటుచేసుకుని మృతుడు విజయ్‌భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. అప్పటి నుంచి త్రాగుడికి బానిసై తిరుగుతూ ఉండేవాడని సోమవారం మృతుని భార్య తమ పిల్లలను చూడడానికి భర్త వద్దకు రాగా .. మరలా వారి మధ్య వివాదం జరగడంతో విజయ్ భార్య తిరిగి పుట్టింటికి వెళ్ళిపోయింది. భార్య ఇకమీదట కాపురానికి రాదని మనస్తాపం చెంది సోమవారం పురుగుల మందు సేవించాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతనిని కుటుంబసభ్యులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అ క్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు విజయ్ మృతిచెందాడని నిర్ధారించారు. తన కొడుకు కేవలం భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపం చెంది ఆత్మహత్యను చేసుకున్నాడని, అతని మృతిపై ఎవరిపైన అనుమానం లేదని, మృతుడు తండ్రి జగపతిరావు ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రధాన రహదారికు ఇరువైపులా నీటిని తొలగించిన అధికారులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక గ్రామం వద్ద ప్రధాన రహదారిపై వర్షపు నీరు రోడ్డుకు ఇరువైపులా నిలిచి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో అట్టి సమస్యను గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. డీఎల్‌పీవో సుధీర్ ఆధ్వర్యంలో తూరుబాక గ్రామం వద్ద ప్రధాన రహదారికి ఇరువైపులా జేసీబీ సహాయంతో కాలువలు తీసి అట్టి నీటిని తొలగించారు. నీటిని తొలగించే సమయంలో గ్రామస్తులకు, అధికారులకు వివాదాలు చోటుచేసుకున్నాయి. నీరు నిల్వ లేకుండా తాము నిర్వహించే ప్రయత్నంలో తమకు అడ్డ చెప్పవద్దని, నీరు నిల్వ లేకుండా చూసే బాధ్యత తమపై ఉందని గ్రామస్తులకు, అధికారులు విజ్ఞప్తి చేశారు. అనంతరం జేసీబీ సహాయంతో నీరు తొలగించే ప్రక్రియ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రామకృష్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉబ్బా శ్వేత, పలువురు పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వయనాడ్ బాధితుల కోసం సీపీయం విరాళాల సేకరణ

సారపాక, ప్రభాతవార్త :

కేరళ రాష్ట్రంలో వయనాడ్ బాధితుల కోసం సీపీయం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బూర్గంపహాడ్ మండలంలో సారపాక మెయిన్ సెంటర్‌లో విరాళాల సేకరించారు. ఈ సందర్భంగా సీపీయం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. కేరళ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న తుఫాన్ వరదలు, ఆ రాష్ట్రానికి మేధావులు, వ్యాపారులు ఇతరులు సాయం చేయాలని, కేంద్ర ఎన్‌డీఏ ప్రభుత్వం ఆ రాష్ట్రాన్ని పూర్తిగా ఆదుకోవాలని, జనజీవనం అతలాకుతలం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని అవసరం కేంద్ర ప్రభుత్వంపై ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్కే అబీదా, కొవ్వలూరి నాగమణి, ఎస్కే అబ్దుల్, బోళ్ళ ధర్మ, గుండుమల్ల శ్రీను, రెడ్డి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి ఓ వరం

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

కరకగూడెం, ప్రభాతవార్త:



పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ ఓ వరమని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కరకగూడెం మండలంలోని భట్టుపల్లి రైతువేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 21 మంది నిరుపేద కుటుంబాలకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రుల ఆర్థిక కష్టాలను తీర్చడానికి కళ్యాణ లక్ష్మీ పథకం ఎంతో మేలు చేస్తుందని, కాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రభుత్వ పాలనలోనే బడుగుబలహీన వర్గాలు, మైనార్టీలు, రైతులు, రైతుకూలీలు, యువకులకు నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. రైతుల యొక్క రుణాలు మాఫీ చేసి రైతు పక్షపాతిగా నిలిచిందని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. మండలంలోని పులుసుబొంత ప్రాజెక్టుకు సంబందించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరూ చేయించి ప్రాజెక్టును పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కర్యకర్తలు పాల్గొన్నారు..

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయంలో తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంవీఐ తోట కిషన్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, భాస్కర్, యాకూబ్, పాషా, రవి, కామేష్, తదితరులు పాల్గొన్నారు.

## 56 కేజీల గంజాయి పట్టివేత



భద్రాచలం క్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో ఎక్సైజ్, ఎన్ఫోర్స్‌మెంట్ ఖమ్మం అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం రూట్‌వాచ్‌లో భాగంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో స్కోడా కారులో గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నారు. ఎక్సైజ్ అధికారులను చూసి ఒక వ్యక్తి పారిపోగా మరో వ్యక్తి అధికారులకు పట్టుబడ్డాడు. వ్యక్తి నుంచి 57.56 కేజీల గంజాయి, కారు, సెల్‌ఫోన్‌ను అదుపులోకి తీసుకుని సీజ్ చేశారు. దీని విలువ రూ. 3.27 లక్షలు ఉంటుందని తెలిపారు. పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.